https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 37 | కర్నూలు | శనివారం మార్చి 14 2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi





మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్స్క్రైబ్, లైక్.



# ఎపి జెన్కో అద్భుత ప్రతిభ

**ఒకే రోజు 6160 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి**

**అధికారులను అభినందించిన సిఎం చంద్రబాబు**



అమరావతి,మార్చి13(శ్రీచక్ర) : ఏపీ పవర్ జనరేషన్ కార్పొరేషన్ విజయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. ఏపీ జెన్కో ఒకే రోజు 6160 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సాధించి సరికొత్త చరిత్ర సృష్టించిందని వ్యాఖ్యానించారు. ఈ నెల 11వ తేదీన, 6160 మెగావాట్ల ఉత్పత్తితో 93.19 శాతం సామర్థ్యాన్ని సాధించడం గొప్ప విషయమని తెలిపారు. ఈ రికార్డు ఒక్కరోజే సాధించడం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగానికి సాక్ష్యమని పేర్కొన్నారు. ఈ ఘనత సాధించడంలో భాగస్వాములైన జెన్‌కో ఎ÷-లాంట్ల కార్మికులు, ఉద్యోగులు, సిబ్బంది, ఉన్నతాధికారులకు, శాఖా మంత్రికి, మొత్తం జెన్‌కో టీమ్‌కు సీఎం ప్రత్యేక అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వ 20 నెలల పాలనలో విద్యుత్ రంగం పుంజుకుని వెలుగులు జిమ్ముతోంది అనేందుకు ఈ ఘనత సాక్ష్యమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో జెన్‌కో సాధించే విజయాలు రాష్ట్రానికి మాత్రమే కాకుండా, దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఒకే రోజు 6160 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధించటం జెన్‌కోకి చరిత్రాత్మక ఘనత అని వెల్లడించారు. ఈ విజయంతో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగం భవిష్యత్తులో మరిన్ని రికార్డు లు సృష్టించేందుకు సిద్ధమైందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

# అమరావతి నిర్మాణాలు మరింత వేగవంతం

**నిర్మాణ పనుల వేగంగా పూర్తికి అనుమతి**

**రూ.2,316 కోట్ల పరిపాలన అనుమతులు మంజూరు**

**చిన్నతరహా పరిశ్రమల ద్వారా 17 వేల మందికి కొత్తగా ఉపాధి**

**3,500 సూక్ష్మ పరిశ్రమలకు రూ.300 కోట్ల ఆర్థిక సాయం**

**'సఖీ నివాస్' పేరుతో పిల్లల సంరక్షణకు హాస్టళ్ల ఏర్పాటు**

**ఏప్రిల్ 2 నుంచి 90 రోజులపాటు జలధార కార్యక్రమం**

**గ్యాస సరఫరాలో ఇబ్బందుఉల రాకుండా మంత్రుల పర్యవేక్షణ**

**ఎపి కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాలు**



అమరావతి,మార్చి13(శ్రీచక్ర) అమరావతిలో ప్రతిష్ఠాత్మకమైన సచివాలయం, ప్రభుత్వ విభాగాధిపతుల టవర్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ భవనాల్లో మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనుల కోసం రూ.2,316 కోట్ల పరిపాలన అనుమతులను మంజూరు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ÷ాజధానిలో తెలుగు సంస్కృతిని చాటిచెప్పేలా రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణ ానికి ఆమోదం తెలిపారు. అమరావతిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. దీనిలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణం నుంచి సాగునీటి ప్రాజెక్టుల వరకు పలు అంశాలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఎం చంద్రబాబు నేతృత్వంలో శుక్రవారం జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం రాష్ట్ర ప్రగతికి దిశానిర్దేశర చేసింది.




# అసోంలో రూ.4,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు

**శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మోడీ**

**కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం**

గువాహటి,మార్చి13(శ్రీచక్ర) : అస్సాం అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ఆ రాష్ట్రంలో పర్యటించారు. రూ.4,500 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేశారు. షెడ్యూల్ ప్రకారం కోకరాఝూర్‌లోని బహిరంగ సభలో మోదీ ప్రసంగించాల్సి ఉన్నప్పటికీ వాతావరణ ప్రతికూలత కారణంగా వేదిక వద్దకు చేరుకోలేకపోయారు. దీంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. అస్సాం అభివృద్ధికి రూ.4,500 కోట్లతో పలు పనులు ప్రారంభించామని, ఇందులో రూ.1,100 కోట్లు బోడోలాండ్ ప్రాంతంలోని రోడ్ల కోసం ఖర్చు చేయనున్నామని చెప్పారు. అస్సాం మేళా ఇనిషియేటివ్ మూడో దశలో అస్సాంలో రోడ్ల అనుసంధానం మరింత పటిష్టమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, గౌహతి-న్యూ జల్‌పాయ్‌గురి ఎక్స్‌ప్రెస్‌లను మోదీ జెండా ఊపి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ బోడోలాండ్‌ను తప్పుడు హామీలతో దశాబ్దాలుగా వంచించిందని, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే బోడోలాండ్ ప్రాంత ప్రజల కలలు సాకారమయ్యాయని అన్నారు. అటు కేంద్రంలో, ఇటు అస్సాంలో కాంగ్రెస్‌కు ప్రజలు ఉద్వాసన చెప్పి బీజేపీ-ఎన్డీయేకు అవకాశం ఇవ్వడంతో చిత్తశుద్ధితో తాము అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. కాంగ్రెస్ వివిధ గ్రూపుల మధ్య అసంతృప్తిని పెంచితే, శాంతి కోసం బీజేపీ పాటుపడిందని, బోడో పీస్ ఒప్పందంపై సంతకం చేసి అన్ని ప్రధాన సంస్థలు, గ్రూపులను ఏకతాటిపైకి తెచ్చిందని చెప్పారు.

# తొలి ఎఐ క్యాంపస్ కాలేజీగా బిట్స్ పిలాని

**మంత్రి లోకేశ్‌తో బిట్స్ ప్రతినిధుల భేటీ**

**క్యాంపస్ నిర్మాణ ప్లాన్‌లపై చర్చ**

**వేయికోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడి**



అమరావతి,మార్చి13(శ్రీచక్ర) : రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న బిట్స్ పిలానీ దేశంలోనే మొదటి ఏఐ క్యాంపస్‌గా ఉండబోతోందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌కు ఆ సంస్థ ప్రతినిధులు స్పష్టం చేశారు. అధునాతన సాంకేతికతో పాటు వ్యవసాయం నుంచి వాతావరణం, ఆరోగ్య సంరక్షణ వంటి కోర్సులు సైతం ఇక్కడ ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి లోకేశ్‌కు వారు వివరించారు. శుక్రవారం ఉండవల్లిలోని మంత్రి లోకేశ్ నివాసంలో ఆయనతో బిట్స్ పిలానీ ప్రతినిధులు సమావేశమయ్యారు. బిట్స్ పిలానీ నిర్మాణ ప్లాన్లను మంత్రి నారా లోకేశ్ పరిశీలించారు. బిట్స్ పిలానీ ప్రతినిధులు లోకేశ్‌ను కలిసి ప్లాన్లు చూపించారు. క్యాంపస్‌లో ఏఐ, డేటా సైన్స్, రోబోటిక్స్, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ కోర్సులు ఉంటాయని ప్రతినిధులు వివరించారు. రెండు దశల్లో 7 వేల మందికి అవకాశం కల్పించేలా నిర్మాణాలు ఉంటాయన్నారు. క్యాంపస్‌పై ఐదేళ్లలో రూ.1000 కోట్లు పెట్టుబడి పెడతామని ప్రతినిధులు మంత్రికి తెలిపారు. 'నెక్స్ట్ జెన్ టెక్నాలజీలతో క్యాంపస్ నిర్మిస్తున్నాం. గ్రీన్ బిల్డింగ్, రెన్యువబుల్ ఎనర్జీ విధానాలు పాటిస్తున్నాం. ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అమరావతి బిట్స్.. దేశంలోనే మొదటి ఏఐ క్యాంపస్ కానుంది.




వ్యవసాయం, వాతావరణం, ఆరోగ్యం సంరక్షణ కోర్సులు ఉంటాయి' అని బిట్స్ ప్రతినిధులు లోకేశ్‌కు వివరించారు. సాధ్యమైనంత త్వరగా క్యాంపస్ ప్రారంభించేలా చూడాలని లోకేశ్ సూచించారు. ఈ సందర్భంగా బిట్స్ చేపట్టిన నిర్మాణ ప్లాన్లను లోకేశ్ పరిశీలించి.. సంతృప్తి వ్యక్తం చేశారు. సాధ్యమైనంత త్వరగా అమరావతి క్యాంపస్ ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని వారిని మంత్రి లోకేశ్ కోరారు.

# వంటగ్యాస్ కొరతపై హోటల్స్ యజమానుల ఆందోళన

**ఆర్థిక మంత్రి పయ్యావులతో కలిసి చర్చలు**

**ఆంక్షలతో హోటల్స్ నడిపేందుకు సిద్ధమని వెల్లడి**

**సోమవారం నిర్ణయం తీసుకుంటామన్న మంత్రి**




అమరావతి,మార్చి13(శ్రీచక్ర) : రాష్ట్రంలో వంటగ్యాస్ కొరత తీవ్రమవుతున్న నేపథ్యంలో విజయవాడ హోటల్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అమరావతిలోని సచివాలయంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిశారు. గ్యాస్ కొరత కారణంగా హోటల్ పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన పలు కీలక చర్యలపై చర్చించారు. విజయవాడ హోటల్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణ ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్యాస్ పొదుపు కోసం తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొంటూ పలు ప్రతిపాదనలు మంత్రి ముందు ఉంచారు. గ్యాస్ వినియోగాన్ని తగ్గించేందుకు హోటళ్ల పనివేళ లను కుదించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి సోమవారం హోటళ్లకు సెలవు దినంగా ప్రకటిస్తే గ్యాస్ పొదుపునకు అవకాశం ఉంటుందని సూచించారు. రెస్టారెంట్లలో లభించే మెనూను కుదించాలని, అలాగే ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ వ్యాపారాన్ని నియంత్రించడం ద్వారా గ్యాస్ వినియోగాన్ని అదుపు చేయవచ్చని తెలిపారు. ప్రస్తుతం రెస్టారెంట్లకు కేవలం 75శాతం మాత్రమే గ్యాస్ సరఫరా జరుగుతోందని, హోటళ్లకు ఇచ్చే కోటా గ్యాస్ మరో రెండు రోజుల్లో పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీ ÷వ్ స్టార్ హోటల్స్ ప్రెసిడెంట్ స్వామి మాట్లాడుతూ, ÷వ్ స్టార్ హోటళ్లకు మరో 5 నెలల వరకు సరిపడా అౌఉ గ్యాస్ కనెక్షన్ ఉందని తెలిపారు. అయితే, సాధారణ హోటళ్లు మూతపడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. హోటల్ యజమానుల సమస్యలను విన్న మంత్రి పయ్యావుల కేశవ్ సానుకూలంగా స్పందించారు. అన్ని హోటళు ఒకేసారి కాకుండా, ప్రాంతాల వారీగా షెడ్యూల్ ప్రకారం తెరిచి ఉంచేలా ఆలోచన చేయాలని మంత్రి సూచించా రు.గ్యాస్ కొరతపై చర్చించేందుకు సోమవారం తర్వాత మంత్రుల కమిటీ సమావేశం కానుందని, ఆ రోజు హోటల్ అసోసియేషన్ ప్రతినిధులను కూడా పిలిచి చర్చించి కీలక నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. బర్నర్ల వినియోగం తగ్గించడం, ఇతర పొదుపు చర్యలపై ప్రభుత్వం త్వరలోనే స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయనుందని మంత్రి పేర్కొన్నా రు.కాగా, వంటగ్యాస్ కొరత ప్రభావం సామాన్యులతో పాటు హోటల్ పరిశ్రమపై తీవ్రంగా పడుతోంది. ప్రభుత్వం తీసుకునే 'సోమవారం నిర్ణయం' రాష్ట్రంలోని వేలమంది హోటల్ కార్మికులు, వినియోగదారులపై ప్రభావం చూపనుంది.

# నేడు జనసేన ఆవిర్భావ దినోత్సవం

**అల్లూరు జిల్లా గిరిజనలతో నేడు పవన్ భేటీ**

అమరావతి,మార్చి13 లోకేశ్ కోరారు.: మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ శ్రేణులు వేడుకలకు సిద్ధమయ్యారు. అయితే, ఈ ఏడాది పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని గిరిపుత్రుల మధ్య జరుపుకోవాలని పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గంలోని నందిగరువు గ్రామంలో పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. ఈ పర్యటనలో మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొంటారు. గిరిజనుల కష్టసుఖా లను తెలుసుకుంటూనే, వారి మధ్యే పార్టీ ఆవిర్భావ వేడుకలను నిర్వహి ంచనున్నారు.తొలుత ఓనూరు జంక్షన్ వద్ద జనసేన జెండాను పవన్ కళ్యాణ్ ఆవిష్కరిస్తారు. అనంతరం 'పీఎం జన్ మన్' (ప్రధాన మంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్) పథకం కింద నిర్మించిన రోడ్లను ఆయన స్వయంగా పరిశీలిస్తారు. ఓనూరు జంక్షన్ నుంచి నందిగరువు వరకు నిర్మించిన 2.4 కి.మీ రహదారిని కాలి నడకన ప్రయాణిస్తూ పనుల నాణ్యతను తనిఖీ చేస్తారు. తర్వాత నిర్మాణం పూర్తయిన రహదారులను గిరిజనుల సమక్షంలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమం పూర్తి అయిన తర్వాత నందిగరువు గ్రామ ప్రజలతో పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా భేటీ అవుతారు. వారి సమస్యలను అడిగి తెలుసుకునేందుకు 'మాటా-మంతి' కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.



# సంపాదకీయం

## ధాన్యం ఎగుమతి,దిగుమతులను సమీక్షించాలి!


పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలతో ఎగుమతులు, దిగుమతులు ఆగిపోయాయి. ఓ రకంగా ఇది మనం సంక్షోభాన్ని సరిదిద్దకునే సమయంగా భావించాలి. ఇప్పటికే ఇబ్బడిముబ్బడిగా ధాన్యాలు దిగుమతి చేసుకుంటున్నా భారత్ ఈ దశలో వీటిపై పునరాలోచన చేయాలి. దేశీయంగా పప్పు ధాన్యాలు, నూనె ధాన్యాలు విపరీతరంగా పండుతున్నా, రైతులకు కనీస మద్దతు ధరలు చెల్లించడం లేదు. అలాగే వేసిన పంటలను కొనుగోలు చేయడం లేదు. తెలంగాణలో శనగ, మక్కజొన్నలకు డిమాండ్ లేకుండా పోయింది. శనగ కొనుగోళ్లపై స్పష్టత కరవైంది. రైతులు సాగుచేసిన శనగ పంటకు మద్దతు ధర అందించడానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై స్పష్టత కరువైంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. శనగ పంటను నిల్వ ఉంచుకున్న రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం ఎదురు చూస్తున్నారు. పంట పెట్టుబడి కోసం చేసిన అప్పులు తిరిగి చెల్లించడానికి ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తుందని కొంతమంది రైతులు వాపోతున్నారు. ఈ దశలో దేశీయంగా ఆయా రాష్ట్రాల్లో పండుతున్న పంటలను కొనుగోలుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ఆహార ధాన్యాలను కొనుగోలు చేసి, ప్రజలకు సరసమైన ధరల్లో అందించాలి. అదేవిధంగా దిగుమతులపై పూర్తి ఆంక్షలు విధించాలి. నూనెలు, పప్పులను దిగుమతి చేసుకోవడం తక్షణం ఆపాలి. గత కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, గ్రామీణ ప్రాంతానికి సంబంధించి మూడు పద్దులను అంటే రూ.60 వేల కోట్ల వరకు కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెట్టలేదని సమాచారం.. ఈ సంవత్సరం అందుకు భిన్నంగా జరుగుతుందని ఆశించలేం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంవత్సరం బడ్జెట్లో ధరల స్థిరీకరణ కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. కేంద్రం ఎఫ్‌సిఐ ద్వారా వివిధ రాష్ట్రాల నుంచి కొనాల్సిన కందులు, శనగలు, పెసలు, మొక్కజొన్నలు లాంటి 25 రకాల పంటలను కొనడానికి నిరాకరించింది. దేశంలోని 24 వేల స్థానిక మార్కెట్లు, 125 ప్రత్యేక మార్కెట్ల నిర్వహణను వదిలేయడం సరైనది కాదు. నిజానికి ధాన్యం సేకరణ, తిరిగి ప్రజలకు వాటిని ఆహార ధానా÷-యల రూపంలో చేరవేయడంలో పక్కా ప్రణాళిక లేకుండా పోయింది.ప్రైవేటు వ్యక్తులు కంపెనీలు, మార్కెట్లు పెట్టుకునేందుకు అనుమతించే బిల్లును గత ఫిబ్రవరిలో పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింప చేసుకుంది. గత రెండు సంవత్సరాలుగా వరి ధాన్యం, పత్తి, మిర్చి, పొగాకు, ఉల్లిపాయలు, కోకో లాంటి పంటలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలకు కొనేవారే లేకుండా పోయారు. తక్కువ ధరలకు రైతులు అమ్ముకోవలసి వస్తున్నది. నిజానికి వ్యవసాయ విధానం సక్రమంగా ఉంటే, అనవసరపు దుబారా ఖర్చులు తగ్గించి, దేశీయంగా పంటలను ప్రోత్సహించి, ఉన్న పంటలను కొనుగోలు చేయాలి. అలాగే ప్రజలకు తక్కువ ధరలకు నిత్యాసవరాలు సరఫరా చేసే వ్యవస్థను రూపొందించాలి. దీంతో దేశంలో ఆకలి బాధతలు తగ్గడంతో పాటు, కొనుగోలు శక్తి కూడా పెరుగుతుంది. కానీ గొప్పలు చెబుతున్న బిజెపి నేతలు ఒక్కరు కూడా సమగ్ర వ్యవసాయ విధానంపై ఆలోచన చేయడం లేదు. పంటలు పండుతున్నా, సామాన్యులకు ధరలు అందడం లేదు. అలాగే ఇబ్బడి ముబ్బడిగా దిగుమతులు పెంచేస్తున్నారు. ఉన్న వ్యవసాయాన్ని నాశనం చేసే చట్టాలు చేయడం, పార్లమెంట్, అసెంబ్లీల్లో వ్యవసాయ ధరలు లేక రైతులు బాధపడుతున్నారని మొసలి కన్నీరు కార్చడం అలవాటైపోయింది. ఇకపోతే న కిలీ విత్తనాలు కూడా రైతులను నట్టేట ముంచుతున్నాయి. విత్తనాలు అమ్మిన కంపెనీలపై చర్యలు తీసుకోవడం లేదు.కంపెనీ దగ్గర కొన్న విత్తనాలు సరిగ్గా మొలవకపోయినా, తగిన దిగబడి రాకపోయినా తర్వాత వ్యవసాయ సీజన్ లోపు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని 2001 విత్తన బిల్లులో ఉంది. కానీ ఈ తాజా బిల్లు ప్రకారం కంపెనీ విత్తనాలు రెండుసార్లు మొలవకపోయినా, సరైన దిగుబడులు రాకపోయినా ఆ రైతులకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించనవసరం లేదు. మూడవసారి ఆ కంపెనీ విత్తనాలు విఫలమైతే ఆ కంపెనీ ప్రభుత్వానికి ఫెనాల్టీ చెల్లించాలని బిల్లులో ఉంది కానీ రైతులకు నష్టపరిహారం చెల్లించాలని లేదు.పంటల బీమా చట్టం' కార్పొరేట్ కంపెనీలకు ధీమా కల్పిస్తున్నది కానీ రైతులకు కాదు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఆపరేషన్ గైడ్‌లైన్స్ మాత్రం వివరంగా ఉన్నాయి. ఆచరణలో ఈ పద్దు కింద ప్రతి సంవత్సరం కేటాయించే రూ.15 వేల కోట్లలో ఐదు వేల కోట్లు కూడా రైతులకు చేరడం లేదు. రూ.10 వేల కోట్లను కార్పొరేట్ బీమా కంపెనీలు మింగేస్తున్నాయి. వాతావరణం, క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంటేషన్‌లో ప్రైవేట్ కంపెనీల డేటాను వాడుతున్నారు. ప్రభుత్వ వ్యవసాయ బీమా కంపెనీలు డమ్మీలుగా మిగిలిపోతున్నాయి. ప్రైవేట్ కంపెనీదే పెత్తనం, వారే దోచేస్తున్నారు.వ్యవసాయానికి సంబంధించి పురుగు మందులలో అత్యంత దోపిడి జరుగుతున్నది. 100 రూపాయల మందుని వెయ్యి రూపాయలకు, 300 రుపాయలది 3 వేలకు అమ్ముతూ వ్యాపారస్తులు అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నారు. దీనికి కారణం 'నూతన పురుగు మందుల విధానం'లో ఎం.ఆర్.పి విధానం పాటించాలని లేకపోవడమే. పురుగులను చంపడానికి ఆ ద్రావకంలో ఎంత శాతం మందు ఉండాలో అది ఉండక పోయినా వ్యాపారస్థులను అడిగేవారు లేరు. ఇలాంటి సమస్యలన్నీ చర్చించాలి. ఇందుకు తగిన సమయం ఇదే. సమగ్ర వ్యవసాయ విధానం,ఎగుమతులు దిగుమతులపై చర్చించాలి. దేశీయ పంటలను పండించుకుని తినేలా వ్యవస్థీకృత పద్దతిని తీసుకుని రావాలి. అప్పుడే దేశం ఆర్థికంగా బలపడుతుంది.

# గిరిజనుల అభివృద్ధికి జిల్లా అధికారులు తోడ్పడాలి
## రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ పి.వెంకటప్ప



కర్నూలు మార్చి 13 (శ్రీచక్ర): గిరిజనుల హక్కుల పరిరక్షణ, తప్పుడు ా సర్టిఫికేట్లపై విచారణ ? విద్య, సంక్షేమం మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధిపై అధికారులకు సూచనలు చేసిన ఎస్టి కమిషన్ మెంబర్ పి.వెంకటప్ప. శుక్రవారం మధ్యాహ్నం కర్నూల్ స్టేట్ గెస్ట్ హౌస్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులు మరియు డివిజన్ అధికారుల సమావేశాన్ని రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ పి వెంకటప్ప నిర్వహించారు. ఈ సందర్భంగా మెంబర్ పి.వెంకటప్ప మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కర్నూల్ జిల్లాలోని గిరిజనులకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు అందే చర్యలు జిల్లా అధికారులు తీసుకోవాలని వాటిని ఎస్టీ కమిషన్ మెంబర్గా పర్యవేక్షించమని నన్ను నియమించడం జరిగిందని కావున జిల్లాలోని అధికారులు గిరిజనుల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో కర్నూలు జిల్లా లో గిరిజనుల హక్కుల పరిరక్షణ, తప్పుడు ఎస్టీ (ా) సర్టిఫికేట్ల జారీపై విచారణ, అలాగే గిరిజన ప్రాంతాల అభివృద్ధి అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లాలో కొంతమంది వ్యక్తులు తప్పుడు ఎస్టీ సర్టిఫికేట్లు పొందినట్లు సమాచారం అందుతున్న నేపథ్యంలో డీఎంసీ సభ్యులు, ఎస్ ఎస్ఏ పి ఓ మరియు డీటిడబ్ల్యూఓ కలిసి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని సమగ్ర విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.కర్నూలు రైతు బజార్లో ఎస్టీలకు కూడా వ్యాపారం చేసుకోవడానికి అవకాశం కల్పించాలని ఎస్టేట్ ఆఫీసర్లను కోరారు. అటవీ ప్రాంతాల్లో, ముఖ్యంగా రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల హక్కులను పరిరక్షించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో నివసించే గిరిజనుల సమస్యలను పరిగణలోకి తీసుకుని అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో రోడ్లు, విద్యుత్ హై టెన్షన్ లైన్లు (ఊతిణష్ట్ర ూవనిబతినీని అజీఎశ్రీవబ) వంటి అభివృద్ధి పనులు చేపట్టేటప్పుడు చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ స్థానిక గిరిజనులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఓటీఆర్ఐ (ఓత్రి ) పరిధిలో ఉన్న పాఠశాలలు మరియు హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గత విద్యాసంవత్సరంలో ఎస్సీఎస్సీ (ూూఅ) పరీక్షల్లో 98.90 శాతం ఉత్తీర్ణత సాధించి మంచి ఫలితాలు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం 560 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారికి అవసరమైన విద్యా సదుపాయాలు, మార్గదర్శక కార్యక్రమాలు అందించామని తెలిపారు. విద్యార్థులకు 1062 జతల ఎస్.యూ. డ్రెస్‌లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించేలా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు సుమారు రూ.72 లక్షలను కలెక్టివ్ ఫండ్‌గా సమీకరించి విద్యార్థుల అభివృద్ధి కోసం వినియోగిస్తున్నామని అధికారులు తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రగతిని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, జిల్లాలో నీరు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా మద్దికేర, తుగ్గలి, కర్నూలు రూరల్ ప్రాంతాల్లో స్మశానాలు, తాగునీరు, రోడ్డు వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, ఎస్టీ వర్గాలకు ఇళ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని, ఎవరూ ఇల్లు లేకుండా ఉండకూడదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏపీఎంఐపీ (ంఖఓఎఖ) ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ ఎస్ టి రైతులకు 100 శాతం సబ్సిడీపై అందిస్తున్న పథకాల గురించి వివరించారు. అలాగే సీడ్ క్యాంప్ కార్యక్రమం ద్వారా 20 మంది అభ్యర్థులను ఎంపిక చేసి వారికి సుమారు రూ.10 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆర్డీఓ ద్వారా భూమి మరియు గృహ స్థలాలకు సంబంధించిన అంశాలు, ముఖ్యంగా ఎస్టీ వర్గాలకు సంబంధించిన సమస్యలపై కూడా సమావేశంలో చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో సివిల్ హక్కుల దినోత్సవం కార్యక్రమాలను నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించాలని అధికారులు సూచించారు. ఈ. సమావేశానికి కర్నూలు ఆర్డీఓ సందీప్ గారు, జెడ్పీ సీఈఓ నాసర రెడ్డి , ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ దీప్తి , పశుసంవర్ధక శాఖ ఏడి హేమంత్ కుమార్ , ఐసీడీఎస్ పి.డి విజయ , డీటీసీ శాంత కుమారి , డీటిడబ్ల్యూఓ సురేష్ మరియు ఫిషరీస్, ట్రేజరీ, శాఖకు చెందిన డిప్యూటీ డైరెక్టర్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
## గత రెండున్నర నెలల్లో 1,666 కేసులు నమోదు





కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ కర్నూలు మార్చి 13 (శ్రీచక్ర): డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయని, మద్యం సేవించి వాహనాలు నడిపి ఇష్టానుసారంగా డ్రైవింగ్ చేస్తూ ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికే ఈ ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నామని ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను పోలీసులు ముమ్మరం చేశారన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించిన పోలీసులు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించి నిబంధనలు పాటించకుండా మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల వివరాలు జనవరి నెలలో ? 806 కేసులుఫిబ్రవరి నెలలో ? 573 కేసులు, మార్చి (12వ తేదీ వరకు) ? 287 కేసులు మొత్తం రెండున్నర నెలల్లో నమోదైన కేసులు : 1,666, కర్నూలు ఎస్పీ జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు.మద్యం సేవించి వాహనాలు నడవకండిట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించండినిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ఇతరుల ప్రాణాలకు ముప్పుకలిగించవద్దు.సురక్షిత ప్రయాణం అందరి బాధ్యత. మద్యం సేవించి వాహనాలు నడపకుండా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు


# ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి జిల్లా కల్చరల్ విభాగం చైర్మన్ శ్రావణ్ తొలగింపు



నిజామాబాద్, మార్చి ల13 (శ్రీచక్ర): సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నిజామాబాద్ జిల్లా కల్చరల్ అండ్ హెరిటేజ్ సెల్ చైర్మన్ గా పని చేసిన కె. శ్రావణ్ కుమార్ ను జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా ప్రెసిడెంట్ బోయిని శ్రీధర్ శుక్రవారం తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా మీడియతో శ్రీధర్ మాట్లాడుతూ సామాజిక సేవలో ప్రజా సంక్షేమం కోసం ముందుకు వెళుతున్న తమ సంస్థ నియమ నిబంధనలు ప్రకారం పని చేయకుండా సంస్థ నిబంధనలు పక్కన పెట్టి అవినీతికి పాల్పడిన కారణంగా, విచారణ చెప్పట్టిన తమ జాతీయ చైర్మన్ శ్రావణ్ కుమార్ ను తొలగించడం జరిగిందన్నారు. తమకు చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా ఎవరు ప్రవర్తించిన ఉపేక్షించేది లేదన్నారు. ప్రతి జిల్లాలో అబ్జర్వేషన్ కమిటీ ఒకటి ఉంటుందని ఎవరు తప్పు చేసిన కూడా తమకు సమాచారం ఉంటుందని అలాంటి వారి పైన నిఘా ఉంచి తగిన చర్యలు తీసుకొని తొలగించడం జరుగుతుందని తెలిపారు. సామాజిక సేవే తమ లక్ష్యం అని శ్రీధర్ అన్నారు. నేటి నుండి శ్రవణ్ కుమార్ కు తమ ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి కి ఎటువంటి సంభందం లేదని మీడియా ముఖంగా ప్రకటించారు.

# ప్రతిరోజు మొండి బకాయిదారుల ఆస్తులు జప్తు
## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్





కర్నూలు, మార్చి 13 (శ్రీచక్ర): ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి మరికొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో, ఇకపై దీర్ఘకాలంగా పన్నులు చెల్లించని మొండి బకాయిదారులపై కఠిన చర్యలు తీసుకుని ప్రతిరోజు ఆస్తుల జప్తు ప్రక్రియ చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో రెవెన్యూ విభాగ సిబ్బంది, అడ్మిన్‌లతో నిర్వహించిన సమావేశంలో పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్ష చేపట్టారు. ఆర్ఐలు, సచివాలయాల వారీగా వసూళ్ల పురోగతిపై సమీక్షించి, లక్ష్యాలను త్వరితగతిన సాధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. టాప్‌లో ఉన్న మొండి బకాయిదారుల ఆస్తులను సీజ్ చేయాలని, ఎలాంటి ఒత్తిడిలకు తలొగ్గొద్దని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్వోలు జునైద్, స్వర్ణలత, వాజిద్, ఆర్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు:కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు మార్చి 13 (శ్రీచక్ర): ప్రముఖులపై సోషల్ మీడియా వేదికల్లో అనుచిత వ్యాఖ్యలు, అసత్య ప్రచారాలు, వ్యక్తుల గౌరవానికి భంగం కలిగించే పోస్టులు చేయడం చట్ట విరుద్ధమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో తప్పుడు వార్తలు, ద్వేషపూరిత వ్యాఖ్యలు లేదా అసభ్యకర పోస్టులు చేసినట్లయితే గుర్తించి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని కర్నూలు ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. సోషల్ మీడియాలో ఎటువంటి సమాచారం అయినా నిజానిజాలు తెలుసుకున్న తర్వాత మాత్రమే షేర్ చేయాలి.అసత్య ప్రచారాలు , ద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం చట్టపరంగా శిక్షార్హం.ఇతరుల వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీసే పోస్టులు, కామెంట్లు చేయకూడదు. సామాజిక విభేదాలు, మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులను ఎట్టి పరిస్థితుల్లోనూ షేర్ చేయకూడదు. అనుమానాస్పద లేదా అనుచిత పోస్టులు గమనించిన వెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ విభాగానికి సమాచారం ఇవ్వాలి.సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించి సమాజంలో శాంతి భద్రతలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ కోరారు.

# గ్రేటర్ లో పన్నుల్లో భారీ రాయితీలు

హైదరాబాద్ మార్చి 13, (న్యూస్ పల్స్)హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలోని ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ప్రభుత్వం బంపర్ ఆఫర్ ప్రకటించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పెండింగ్లో ఉన్న ఆస్తి పన్ను బకాయిలపై ఏకంగా 90 శాతం వడ్డీ మాఫీ చేస్తూ వన్ టైమ్ సెటిల్మెంట్ పథకాన్ని ప్రకటించింది. పాత బకాయిల మీద పేరుకుపోయిన భారీ వడ్డీ భారాన్ని తగ్గించుకోవడానికి ఇది నగరావాసులకు ఒక సువర్ణావకాశం. ఈ ప్రయోజనాన్ని పొందాలనుకునే వారు మార్చి 31, 2026 లోపు తమ బకాయిలను చెల్లించాల్సి ఉంటుంది.పన్ను చెల్లింపుదారులు తమ సౌలభ్యం మేరకు వివిధ మార్గాల్లో ఈ నగదును చెల్లించవచ్చు. జీహెచ్ఎంసీ అధికారిక వెబ్సైట్ , మొబైల్ యాప్ల ద్వారా ఆన్లైన్లో సులభంగా చెల్లింపులు చేయవచ్చు. ఇవే కాకుండా, నేరుగా మీ-సేవా కేంద్రాలు , సిటిజన్ సర్వీస్ సెంటర్లకు వెళ్లి కూడా బకాయిలు చెల్లించి ఈ 90 శాతం వడ్డీ రాయితీని పొందవచ్చని అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా దీర్ఘకాలంగా పన్ను చెల్లించని ఎ పెద్ద ఊరటనిస్తుంది. ప్రభుత్వం నిర్దేశించిన ఈ గడువు ముగిసిన తర్వాత మళ్లీ ఇటువంటి రాయితీలు ఉండకపోవచ్చని, కాబట్టి జాప్యం చేయకుండా త్వరితగతిన పన్ను కట్టాలని అధికారులు సూచిస్తున్నారు. సకాలంలో పన్నులు చెల్లించడం ద్వారా నగర ప్రజలు తమ బాధ్యతను నెరవేర్చడమే కాకుండా, నగర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుతున్నారు.నగరంలో రోడ్ల నిర్మాణం, పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి మౌలిక సదుపాయాలన్నీ ప్రజలు కట్టే పన్నుల ద్వారానే సాధ్యమవుతాయి.

# గుర్రపు డెక్కల నివారణకు చర్యలు

## నగర పాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, మార్చి 13 (శ్రీచక్ర): నగర పరిధిలోని నదులు, కాలువల్లో గుర్రపు డెక్కల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. శుక్రవారం నగశ్వేర ఆలయం సమిపంలోని తుంగభద్ర నది పరిసరాలు, కేవీఆర్ కళాశాల సమిపంలోని కే.సీ కెనాల్ ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. తుంగభద్ర నది, హంద్రీ నది, కే.సీ కెనాల్ ప్రాంతాల్లో గుర్రపు డెక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అవసరమైన చోట్ల డ్రోన్ సాయంతో హైపో ద్రావణాన్ని పిచికారీ చేయనున్నట్లు చెప్పారు. నీటి ప్రవాహాన్ని అడ్డుకునే చెత్త చెదారంను తిప్పల ద్వారా తొలగిస్తూ శుభ్రత పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా గుర్రపు డెక్కల నివారణ చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, డిఈ శ్రీనివాసన్, సిబ్బంది వెంకటేశ్వర్లు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా అందించిన నారాయణ పాండే స్కూల్


## 250 మంది పేదలకు సహాయం



నంద్యాల, మార్చి 13 (శ్రీచక్ర): ఎన్జీవో ఎస్ కాలనీ నారాయణ పాండే హై స్కూల్లో ఘనంగా ఈద్ కిట్ల పంపిణీ జరిగింది. నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీలో ని నారాయణ పాండే హై స్కూల్ అధ్యక్షులు వి ఖాజా హుస్సేన్, పాఠశాల డైరెక్టర్ డాక్టర్ యాకూబ్ పాఠశాల కరస్పాండెంట్ ఇషాక్ వలి ఆధ్వర్యంలో ఈద్ కిట్ ల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఈఇమామ్ వఖాతిబ్ హఫీజ్ షేక్ హిదాయతుల్లా సాహెబ్ మరియు మౌలానా బషీర్ అహ్మ ద్ పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ యాకూబు మాట్లాడుతూ రంజాన్ పండగని పురస్కరించుకొని ఆదాయం రెండున్నర పర్సెంట్ జకాత్ రూపంలో తీసి నటువంటి నిధి ద్వారా ఈద్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది పండగని సుఖసంతోషాలతో ఆనందదాయంగా జరుపుకోవాలని అల్లా ఆదేశాల మేరకు మా నారాయణ పాఠశాలలో గత నాలుగు సంవత్సరాలు నుండి దాదాపుగా 250 మంది పేదలు వితంతువులకు ఈ కిట్ల పంపిణీ చేయడం జరిగింది . ఈ కిట్ల ఉద్దేశం అల్లా ఆదేశాల మేరకు నిరుపేదలు కూడా పండుగ సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఇవ్వడం జరిగింది ఇందులో దాదాపుగా 13 రకాల వస్తువులను కిట్ రూపంలో ఇవ్వడం జరిగింది ముఖ్యఅతిథి అయినటువంటి ఈఇమామ్ వఖాతిబ్ హఫీజ్ షేక్ హిదాయతుల్లా సాహెబ్ మాట్లాడుతూ ఈ యొక్క పాఠశాలలో ఈద్ కిట్ల పంపిణీ గత నాలుగు సంవత్సరాలుగా డాక్టర్ యాకూబ్ మరియు ఇషాక్ వలి వీరిద్దరి ఆధ్వర్యంలో పాఠశాలలో దాదాపుగా 500 కిట్లను పంపిణీ చేయడం జరిగింది అని వీరు చేసినటువంటి యొక్క గొప్ప కార్యానికి ఆ అల్లా యొక్క దువా దీవెనలు ఎల్లప్పుడూ వీరితో ఉండాలని విరు మరెన్నో మంచి కార్యక్రమాలు చేపట్టాలని చెప్పడం జరిగింది మౌలానా బషీర్ అహ్మద్ మాట్లాడుతూ యొక్క రంజాన్ నెల చాలా పవిత్రమైనదని ఈ నెలలో చాలామంది దానధర్మాలు చేసి అల్లా యొక్క కృపకు పాత్రులు అవుతారని ఈ నెలలో ప్రతి ముస్లిం కూడా ఉపవాసాలు నమాజ్ చేసి ఖురాన్ పఠించడం జరుగుతుందని అదేవిధంగా జకాతు ఇవ్వడం ద్వారా పేద ప్రజలకు వాళ్లు కూడా సుఖ సంతోషాలతో పండగ జరుపుకుంటారని చెప్పడం జరిగింది పాఠశాల యాజమాన్యం కేవలం ధార్మికంగా ఆధ్యాత్మికంగా కాకుండా విద్యాపరంగా కూడా పాఠశాలలో ఉన్నతమైన విద్యని పిల్లలకు అందిస్తున్నారని ఎవరైనా పేద విద్యార్థులు ఉంటే వారికి ఫీజులో రాయితీ కూడా ఇవ్వడం జరుగుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో తాహేరా సుల్తానా హెయిర్ సుల్తాన్ ఎడ్యుకేషనల్ సొసైటీ మెంబర్ వి యూసుఫ్ సాయి వాణి పాఠశాల కరస్పాండెంట్ హుస్సేన్ బాషా మరియు నారాయణ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# ప్రముఖ హరికథా విద్వాంసుడు తాటికొండ సాయిరాం హఠాన్మరణం

## తాటికొండ సాయిరాం మృతి కళారంగానికి తీరనిలోటు





కర్నూలు, మార్చి 13 (శ్రీచక్ర): అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుడు, ప్రముఖ హరికథా విద్వాంసుడు తాటికొండ సాయిరాం (53 సంవత్సరాలు) శుక్రవారం గుండెపోటుతో మరణించారు. కర్నూలు నగరంలో పుట్టి, తన తండ్రితాటికొండ గణేశ్ భాగవతార్ వద్దనే హరికథా విద్యను అభ్యసించి,బాల్యంనుండే హరికథనువృత్తిగాఎంచుకుని, సనాతన ధర్మ వ్యాప్తికై కర్నూలు జిల్లాతోపాటు రాష్ట్రంలోని అనేక ప్రదేశాలలో హరికథ విద్యను ప్రదర్శించి, ప్రముఖులచే ఎన్నెన్నో సన్మానాలు పొందిన తాటికొండ సాయిరాం అకాల మరణవార్త తీవ్రంగా కలచివేసిందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, లలితా పీఠం పీఠాధిపతులు శ్రీగురు సుబ్రహ్మణ్యంస్వామి,అన్నమాచార్యప్రాజెక్ట్ కళాకారులు ఘన నివాళులు అర్పించారు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

# గుంతల రహిత రహదారులే లక్ష్యం

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, మార్చి 13 (శ్రీచక్ర): నగర పరిధిలో గుంతల రహిత రహదారులే ప్రభుత్వ లక్ష్యమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం ఆయన కృష్ణనగర్ ఐటీసీ, గుత్తి పెట్రోల్ బంక్ ప్రాంతాల్లో జరుగుతున్న గుంతల పూడ్చివేత పనులను పరిశీలించారు. నగరంలోని రహదారులపై ఏర్పడిన గుంతలను గుర్తించి వేగంగా పూడ్చివేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో రూ.87 లక్షల వ్యయంతో మొత్తం 487 గుంతలను పూడ్చివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడేలా రహదారుల మరమ్మతు పనులు వేగంగా పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా వీకర్ సెక్షన్ కాలనీలో డ్రైనేజీ కాలువల్లో ఉన్న తాగునీటి పైపులైన్లను పరిశీలించారు. నగరంలో వీలైనంత త్వరగా తాగునీటి పైపులను మార్చాలని, ట్యాప్ పైపులు ఉన్న చోట్ల సంబంధిత యజమానుల నుండి సామాగ్రి తీసుకుని మార్పులు చేయాలని సూచించారు. అతిసారం ప్రబలకుండా తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, గిరిరాజ్, ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయాలు దేవాలయాలు-విద్యార్థులకు దిక్సూచి లాంటివి

## లా కోర్సులు మరియు ప్రాధాన్యం ఉన్న కోర్సులు ఏర్పాటుకు కృషి చేస్తాం

## ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషన్ మెంబర్ పి .వెంకటప్ప






కర్నూలు , మార్చి 13 (శ్రీచక్ర): విశ్వవిద్యాలయాలు దేవాలయాలు లాంటివని అవి విద్యార్థులకు దిక్సూచి లాగా పనిచేస్తాయని వాటి పవిత్రతను కాపాడుకొని అభివృద్ధిలోకి సాగాలని ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషన్ మెంబర్ పి. వెంకటప్ప రాయలసీమ యూనివర్సిటీ రివ్యూ సమావేశంలో పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం రాయలసీమ యూనివర్సిటీ సెమినార్ హాల్లో రాయలసీమ యూనివర్సిటీ మరియు కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీ అధికారులతో, ఉద్యోగులు, విద్యార్థులు మరియు ఎస్టీ సంఘాల నాయకుల సమీక్ష సమావేశాన్ని రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ పి వెంకటప్ప నిర్వహించారు ఈ సందర్భంగా కమిషన్ మెంబర్ మాట్లాడుతూ... విశ్వవిద్యాలయాలు దేవాలయాల లాంటివని అవి విద్యార్థులకు మార్గ నిర్దేశం చేస్తాయని వాటి పవిత్రతను కాపాడుకుంటూ అభివృద్ధిలోకి సాగిపోవాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రినారాలోకేష్లఆదేశాలమేరకు అన్ని యూనివర్సిటీలలో ఎస్టీ విద్యార్థులకు ఎక్కడ అన్యాయం జరగరాదని వారికి ఎటువంటి సమస్యలు ఉండకుండా చూసుకోవాలని నన్ను మెంబర్గా నియమించారని వారి ఆదేశాల మేరకే సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు.విశ్వవిద్యాలయంలో ఎస్టీ విద్యార్థులకు ఎన్ని అడ్మిషన్లు ఇచ్చారు, ఎన్ని పీహెచ్డీలు,ఎం ఫిల్ లు ప్రధానం చేశారు, ఫీజు రీయింబర్స్మెంట్, హాస్టల్ వసతులు విద్యార్థుల సమస్యలు మొదలగు నవి మరియు పనిచేస్తున్న ఔట్సోర్సింగ్,పర్మనెంట్ ఉద్యోగస్తుల ఎస్టీ వారి గురించి మరియు ఉద్యోగస్తుల సమస్యల పై రాయలసీమ యూనివర్సిటీ మరియు క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం సందర్భంగా పలువురు ఉద్యోగస్తులు తమకు సరైన జీతభత్యాలు మిగిలిన వారితో సమానంగా ఇవ్వడం లేదని,ఉద్యోగాలను పర్మినెంట్ చేయడం లేదని, కమిషన్ మెంబర్ కు తెలియజేశారు. రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ సమాధానమిస్తూ ఉద్యోగస్తులకు ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశాల మేరకు మరియు కోర్టులు ఇచ్చిన ఆదేశాల మేరకు జీతభత్యాలు కల్పిస్తున్నామని తెలియజేశారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ విద్యార్థులు అంబేద్కర్ విగ్రహ స్థాపనకు వేసే కమిటీల లో ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు లకు స్థానం కల్పించాలని , లైబ్రరీకి అంబేద్కర్ పేరు పెట్టాలని ఎం.ఈడి , బిఈడి కోర్సులు మరియు ప్రాధాన్యం ఉన్న కొత్త కోర్సులు ప్రారంభించి విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించాలని యూనివర్సిటీలో చేసే పనులు టెండర్లు పిలిచి పారదర్శకంగా జరిపించే చర్యలు తీసుకోవాలని కమిషన్ మెంబర్ పి వెంకటప్ప ను కోరారు దానికి సమ్మతించిన మెంబర్ ఆ విధంగా చేయాలని వైస్ ఛాన్సర్ కు సూచించారు .ఈ సందర్భంగా ఎస్టీ కమిషన్ మెంబర్ ఉద్యోగుల సమస్యలకు సమాధానమిస్తూ ఉద్యోగస్తులకు ఎటువంటి నష్టం జరగకుండా వైస్ ఛాన్సర్ పరిధిలో చేయవలసిన పరిష్కారాలు చేయవలసిందిగా కోరారు. పోస్టులు సృష్టించేదానికి యూనివర్సిటీ ఆస్తులు కాపాడుకునే చర్యలు యూనివర్సిటీకి అవసరమైన నిధులు రాబట్టడానికి రాష్ట్ర గవర్నర్ ద్వారా కృషి చేయడం జరుగుతుందని, న్యాయస్థానాల ఆదేశాలను పాటిస్తూ ఉద్యోగుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ వెంకట బసవరావు మాట్లాడుతూ...యూనివర్సిటీలో పనిచేస్తున్న ఉద్యోగస్తుల వివరాలను ప్రస్తుతమున్న కోర్సులను మరియు ఇతర వివరాలను కమిషనర్ మెంబర్ కు తెలియజేశారు. ప్రభుత్వ నిబంధనలు మేరకు ఉద్యోగస్తులకు అన్ని విధాల వేతనాలు ఇస్తున్నామని ఆపైన కోర్టు ఆదేశాల మేరకు వారికి వేతనాలు ఇస్తున్నామని ఎవరి పైన కక్ష సాధింపు చర్యలు తీసుకోవడం లేదని నిబంధన మేరకే పని చేస్తున్నామని కమిషన్ మెంబర్ కు తెలియజేశారు. యూనివర్సిటీలోని పనులన్నీ టెండర్ ప్రక్రియ ద్వారా పారదర్శకంగా చేస్తున్నామని ప్రతి విషయంలోనూ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం నిర్వహించుకుని ఆ నిర్ణయాల మేరకు చేస్తున్నామని కమిషన్ మెంబర్ కు తెలియజేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ శ్రీనివాసులు మాట్లాడుతూ కర్నూలు లో మూడు కాలేజీలు కె.వి.ఆర్ సిల్వర్ జూబ్లీ మరియు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లతో క్లస్టర్ యూనివర్సిటీ పనిచేస్తున్నదని తెలియజేశారు ఇందులో పనిచేస్తున్న సిబ్బందిగురించికమిషన్ మెంబర్ కు తెలియజేశారు. ఈ సమావేశానికి రెక్టర్ ఎన్సికే నాయక్, రిజిస్ట్రార్ విజయకుమార్ నాయుడు డిస్టిక్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్ లు పాల్గొన్నారు. యూనివర్సిటీ బోధన సిబ్బంది, భోదనేతర సిబ్బంది విద్యార్థులు మరియు సంఘాల నాయకులు పాల్గొని సమస్యలను మెంబర్ కు విన్నవించారు

# వేసవి తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలేవీ


## కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.శ్రీహర్ష



కర్నూలు, మార్చి 13 (శ్రీచక్ర): కర్నూలు నగరంలో రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.శ్రీహర్ష ప్రశ్నించారు. శుక్రవారం ఆయన నగరానికి తాగునీరు అందించే పంపిణీ వ్యవస్థను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు, మునగాలపాడు నీటి శుద్ధి కేంద్రం, సుంకేసుల జలాశయం, గాజులదిన్నె రిజర్వాయర్ ప్రాజెక్టులను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. నీటి లభ్యత, వేసవి తాగునీటి సరఫరా ప్రణాళికలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా శ్రీహర్ష మాట్లాడుతూ నగరానికి సగటున 100 ఎంఎల్డీ తాగునీరు అవసరమవుతుందని తెలిపారు. నగరానికి నీరు అందించే సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు సామర్థ్యం 0.5 టీఎంసీ కాగా ప్రస్తుతం 0.1 టీఎంసీ మాత్రమే నిల్వ ఉన్నదని, అది గరిష్టంగా మరో 15 రోజులకు మాత్రమే సరిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పదేళ్లుగా సుంకేసుల నుంచి ఎస్ఎస్ ట్యాంకు వరకు పైప్లైన్ నిర్మాణం పూర్తికాక జాప్యం జరుగుతోందని అన్నారు. తుంగభద్ర డ్యాంలో 4 టీఎంసీల నీటి కోట ఉన్నప్పటికీ ప్రస్తుతం డ్యాం గేట్ల మరమ్మత్తుల కారణంగా నీటి విడుదలపై అనిశ్చితి నెలకొన్నదని తెలిపారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పక్కన కార్పొరేషన్కు చెందిన ఖాళీగా ఉన్న 135 ఎకరాల్లో మరో ఎస్ఎస్ ట్యాంకు నిర్మించి కనీసం ఆరు నెలలకు సరిపడా తాగునీటిని నిల్వ ఉంచుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కేపియస్ సభ్యులు హరినాథ్, రామాంజనేయులు, ధర్మరాజు, భార్గవ్, ప్రేమ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గృహ అవసరాల (డొమెస్టిక్)గ్యాస్ వినియోగదారులు గ్యాస్ కొరత గురించి ఎటువంటి అపోహలు వద్దు

## వినియోగదారుల రక్షణ చట్టం గురించి జిల్లా అంతటా అవగాహన కల్పించడంతో పాటు సమర్థవంతంగా అమలు చేయాలి:జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్





కర్నూలు, మార్చి 13 (శ్రీచక్ర): గృహ అవసరాల(డొమెస్టిక్) గ్యాస్ వినియోగదారులు గ్యాస్ కొరత గురించి ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ కమిటీ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ డొమెస్టిక్ గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ కొరత గురించి భయపడాల్సిన అవసరం లేదన్నారు. సరిపడా స్టాక్ అందుబాటులో ఉందన్నారు. ప్లాంట్లలో సాధారణంగా 3 నుండి 6 రోజులకు సరిపడా స్టాక్ నిరంతరం అందుబాటులో ఉంటుందన్నారు. భారత ప్రభుత్వం వాణిజ్య సంస్థలకు (కమర్షియల్ ఎస్టాబ్లిష్మెంట్స్ ) సంబంధించి కొన్ని నిబంధనలు మరియు రేషనింగ్ విధానాలను అమలు చేస్తోందనీ, దీనివల్ల గృహ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు. ఆసుపత్రులు, హాస్టళ్లు మరియు జైళ్ల వంటి అత్యవసర సేవలకు గ్యాస్ సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. రాష్ట్రంలో లేదా జిల్లాలో ఎల్పీజీ కొరత లేదన్నారు. అనవసరంగా భయపడి స్టాక్ పెంచుకోవద్దని, అలా చేయడం వల్ల కృత్రిమ కొరత ఏర్పడే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం మరియు భవిష్యత్తులో కూడా గ్యాస్ సరఫరా సాధారణంగానే కొనసాగుతుందన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ముఖ్యంగా పౌరులకు, విద్యార్థులకు ఈ చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. స్థానిక మార్కెట్లలో విక్రయించే వస్తువుల నాణ్యతను పర్యవేక్షించే బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందన్నారు. ఆహార నాణ్యత విషయంలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్, సివిల్ సప్లైస్ డిపార్ట్మెంట్ ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. చిన్న చిన్న ప్యాకెట్లలో దొరికే వస్తువుల నాణ్యతను, హోటళ్లలో లూజ్ గా విక్రయించే ఆహార పదార్థాల విషయంలో తనిఖీలు చేయాలన్నారు. గత ఒక నెలలో ఈ విషయంలో మంచి పురోగతి కనిపించిందని, అయితే తనిఖీలను మరింత ముమ్మరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం ప్యాక్ చేసిన ఐటమ్స్ మాత్రమే కాకుండా బిర్యానీ, ఇడ్లీ తదితర వాటిలో వాడే పదార్థాలు మరియు వాటి నాణ్యతను కూడా తనిఖీ చేయాలని జాయింట్ కలెక్టర్ ఫుడ్ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ఇలాంటి చర్యల గురించి వార్తాపత్రికలు మరియు మీడియాలో ప్రచారం జరిగినప్పుడు, మిగిలిన వ్యాపారులలో కూడా మార్పు వస్తుందన్నారు. ఆహార భద్రత విషయంలో ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా జిల్లా యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తుందని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. గత వారం రోజులుగా కమర్షియల్ సంస్థలలో గృహ అవసరాలకు ఉపయోగించే ఒఖఉ సిలిండర్లను ఎక్కువగా వాడుతున్నట్లు గమనించామన్నారు. గత వారంలో దీనిపై చర్యలు తీసుకుని, కమర్షియల్ సంస్థల నుండి దాదాపు 300 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నామున్నారు. ఈ తనిఖీలు కొనసాగుతాయన్నారు. ప్రస్తుతం కొన్ని స్కూళ్లలో మాత్రమే కన్స్యూమర్ క్లబ్ లు యాక్టివ్గా ఉన్నాయని, అన్ని పాఠశాలల్లో కన్స్యూమర్ క్లబ్ లు యాక్టివ్గా ఉండాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రభుత్వం ఇప్పటికే అనేక ఆదేశాలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో అది అంత ప్రభావవంతంగా అమలు కావడం లేదన్నారు. మున్సిపల్ కమిషనర్లు ఒక క్రమ పద్ధతిలో తనిఖీలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. మునిసిపాలిటీలు లేదా పంచాయతీలు నీటిని సరఫరా చేస్తున్నప్పుడు ఖచ్చితంగా నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. ఆర్.డబ్ల్యూ.ఎస్ విభాగం అన్ని ప్రభుత్వ రెసిడెన్షియల్ హాస్టళ్లలోని నీటి సరఫరా వ్యవస్థలను తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు. ముఖ్యంగా వేసవి మరియు వర్షాకాలంలో నీరు కలుషితమయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి, ఆ సమయాల్లో తనిఖీలు మరింత తరచుగా జరగాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీలు కేంద్రీకృత నీటి శుద్ధి ప్లాంట్లపై ప్రత్యేక దృష్టి సారించి, పట్టణ ప్రజలందరికీ స్వచ్ఛమైన నీరు అందేలా చూడాలన్నారు. మెట్రాలజీ విభాగం వారు పెట్రోలియం ఉత్పత్తుల నాణ్యతను నిరంతరం తనిఖీ చేయాలన్నారు. కిరాణా దుకాణాల్లో అమ్మే వస్తువుల తూనికలను మున్సిపల్ అధికారులతో కలిసి ఉమ్మడిగా తనిఖీ చేయాలన్నారు. వ్యాపారులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆకస్మిక దాడులు నిర్వహించాలని, అప్పుడే నిజమైన ఫలితాలు వస్తాయన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ నిషేధంపై మరియు తూనికలపై ఒకే రోజున తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.

## ఆపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా





శ్రీ సిటీ మార్చ్ 13(శ్రీ చక్ర) తిరుపతి జిల్లా, సూపరింటెండెంట్ అఫ్ పోలీస్, ఒ. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు ఈరోజు శ్రీ సిటీ ట్రేడ్ సెంటర్ లో శ్రీ సిటీ డి.ఎస్.పి, శ్రీ. బీ వీ శ్రీనివాసులు శ్రీ సిటీలో వివిధ కంపెనీలకు మ్యాన్ పవర్ సప్లై చేస్తున్నటువంటి కాంట్రాక్టర్లతో రోడ్ సేఫ్టీ, మహిళలుపై నేరాలు, సైబర్ క్రైమ్స్, గంజాయి ల పై అవగాహన సదస్సు నిర్వహించారు. మ్యాన్ పవర్ ఏజెన్సీ వర్కర్స్ లేదా ఎంప్లాయిస్ వారు ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టమైన చర్యలు,తీసుకుంటామని తెలిపినారు.మ్యాన్ పవర్ ఏజెన్సీ లో పని చేసే వర్కర్స్ ఉన్న ప్రదేశాలను రోజు వారిగా తనిఖీ చేయాలి. అలాగే ఇతర రాష్ట్రాలకు సంబంధించిన వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ డీటెయిల్స్ ను డిజిటలిజషన్ ద్వారా పూర్తి వివరాలను కలిగి ఉండాలి అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిటీ ఎస్ ఐ లు అయినటువంటి శ్రీమతి ఎం ప్రియాంక, జి సుధీర్ కుమార్ రెడ్డి మరియు శ్రీ సిటీ సెక్యూరిటీ మేనేజర్ వై రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ ప్రగతి పాఠశాలలో సరస్వతి పూజా కార్యక్రమం



కోట : మార్చి 13 (శ్రీ చక్ర):కోట మండల కేంద్రంలోని స్థానిక శ్రీ ప్రగతి విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థులకు పరీక్షలకు ముందు ప్రతి సంవత్సరం జరిపించే సరస్వతీదేవి పూజా కార్యక్రమాన్ని శుక్రవారం పాఠశాల ప్రాంగణం లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ముందుగా సరస్వతి దేవి అమ్మవారిని విశేష పుష్పాలతో అందంగా అలంకరించారు.అర్చక స్వామి దీవి అనంతచార్యులు,శ్రీ ప్రగతి విద్యానికేతన్ కరస్పాండెంట్ శ్రీ పసుపులేటి కిషోర్ పాఠశాల అధ్యాపకులతో కలిసి విద్యార్థిని విద్యార్థుల చేత విశేష పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు అందించారు.ఈ సందర్భంగా కరస్పాం డెంట్ కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్య వలన జ్ఞానం పెరగడమే కాకుండా సమాజానికి మేలు జరుగుతుందని కనుక ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి అత్యున్నత స్థాయికి ఎదగాలని తద్వారా సమాజానికి ఉపయోగపడాలని హితవు పలికారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులు,10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అయినా ప్యాడ్లు పెన్నులు జామెంట్రీ,సామాగ్రిని బహుమతిగా ఇవ్వడం జరిగింది.వేద పండితులు మరియు అధ్యాపకుల దగ్గర విద్యార్థులు ఆశీర్వాదాలను అందుకున్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫైలేరియా వ్యాధి గ్రస్తులకు ప్రత్యేక కిట్లు పంపిణీ

రామచంద్రపురం, మార్చి 13( శ్రీచక్ర) రామచంద్రపురం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు ఫైలేరియా వ్యాధిపై అవగాహన కల్పించి బోదకాలు కలిగిన వారికి ప్రత్యేక కిట్స్ పంపిణీ చేశారు. బోదకాలు అనే వ్యాధి, క్యూలెక్స్ దోమలు ఫైలేరియా రోగిని కుట్టినప్పుడు, ఆ క్రిములు దోమ ద్వారా ఆరోగ్యవంతులకు వ్యాపిస్తాయని, ఈ వ్యాధి లింఫ్ నాళం లో ఉండడం వలన అవి దెబ్బతింటాయని తెలిపారు. వీటి నివారణకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని, దోమతెరలు వాడవలెనని, మురుగునీటి నిల్వలు లేకుండా ఉండాలని తెలిపారు. డాక్టర్ డి హేమ సుధీర్ మాట్లాడుతూ మెడ, చంకలు లేదా గజ్జల్లో శోషరస కణుపులు వాపు , మరియు తరచుగా జ్వరము, బరువు పెరగడం, రాత్రిపూట చెమటలు పట్టడం, కొన్నిసార్లు చలి, నిరంతర అలసట వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ పి బిషప్ రామచంద్రపురం లో 669, కె గంగవరం మండలంలో 298, మండపేట మండలంలో512 , కపిలేశ్వరం మండలంలో 264 , రాయవరం మండలంలో 562, కిట్స్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు మాట్లాడుతూ ఎం ఎం డి కిట్లు ఫైలేరియా (బోదకాలు) వ్యాధిగ్రస్తులకు, ముఖ్యంగా కాళ్ల వాపు, హైడ్రోసిల్ ఉన్నవారికి, ఆరోగ్య శాఖ ద్వారా పంపిణీ చేసే ప్రత్యేక కిట్లు ఈ కిట్లలో సబ్బులు, మందులు, క్రీములు చర్మ సంరక్షణ కోసం ఉంటాయని , ఈ కిట్లు వ్యాధి తీవ్రతను తగ్గించడానికి, సంక్రమణను నిరోధించడానికి మరియు రోగులకు అవగాహన కల్పించడానికి సహాయపడతాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో డాక్టర్ డివిఎస్ వీరభద్రారెడ్డి ,సూపర్వైజర్ బి మరియమ్మ , హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## నియోజకవర్గ అభివృద్ధిలో తగ్గేదే లేదు గ్రామ అభివృద్ధి ప్రజలకి సేవ ఎమ్మెల్యే ఆదిమూలం





వరదయ్యపాలెం మార్చ్ 13(శ్రీ చక్ర) తుంబురు రోడ్డు భూమిపూజ లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంహెచ్ పి వి వ్యాక్సిన్ తో క్యాన్సర్ కు చెక్ : ఎమ్మెల్యేతన సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో తగ్గేదే లేదని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు.శుక్రవారం ఎమ్మెల్యే శ్రీ కోనేటి ఆదిమూలం నారాయణవనం మండలం తుంబూరు చేరుకొని రూ.35 లక్షలతో కొత్తగా నిర్మించనున్న తారురోడ్డు కు భూమి పూజ చేశారు.అనంతరం తుంబూరు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ నేత సుబ్రమణ్యం ను ఎమ్మెల్యే పరామర్శించి, త్వరగా కోలుకొని మళ్లీ ప్రజా జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు.తదుపరి నారాయణవనం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకొని హెచ్ పి వి వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆదిమూలం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా అందించే ఈ హెచ్ పి వి వ్యాక్సిన్ ద్వారా క్యాన్సర్ రాకుండా నివారించవచ్చున్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు అండగా 'సుఖీభవ' నిధులు పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే ఆదిమూలం






వరదయ్యపాలెం మార్చ్ 13(శ్రీ చక్ర) రైతులకు రూ. 17.22 కోట్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంనాగలాపురం ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం,వెంబాకంలో సీమంతం, నాగలాపురంలో వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యేకూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. శుక్రవారం నాగలాపురం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన 'పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ పథకం కింద మండలానికి మంజూరైన రూ. 17.22 కోట్ల నిధులను రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. సాగు పెట్టుబడి కోసం అన్నదాతలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నిధులను నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేస్తున్నట్లు తెలిపారు.వ్యవసాయాన్ని పండుగలా మార్చేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు.శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆదిమూలం నాగలాపురం మండల పరిధిలోని వెంబాకం గ్రామంలో జరిగిన ఓ కుటుంబ సభ్యురాలి సీమంతం వేడుకకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం హాజరయ్యారు.అక్కడ గర్భిణిని ఆశీర్వదించి, కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించారు.అక్కడ నాగలాపురం చేరుకుని సురేష్ కుమార్తె వివాహ వేడుకకు ఎమ్మెల్యే హాజరయ్యారు. నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన ఆయన, వధువు తండ్రి సురేష్ ఇతర కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో అధికారులు కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవానికి ముస్తాబవుతున్న పార్టీ స్తూపాలు

**జోరుగా హుషారుగా జనసేన పార్టీ శ్రేణులు**

**గ్రామాల్లో కొత్త కళతో జనసేన స్తూపాలు దర్శనం**

**ఇప్పటికే సభ్యత్వాలు నమోదులో బిజీబిజీ**




కాజులూరు, మార్చి 13( శ్రీచక్ర)జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు గ్రామాల్లో జనసేన పార్టీ జెండా ఎగరవేయడానికి స్తూపాలు కొత్త రంగులు, హంగులతో దర్శనమిస్తున్నాయి. ఈ మేరకు శుక్రవారం రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి పో పోలిశెట్టి చంద్రశేఖర్ పార్టీ కార్యాలయం నుంచి శనివారం పార్టీ శ్రేణులు చేయవలసిన కార్యక్రమాలపై ఒక ప్రకటన విడుదల చేసారు పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలో 14వ తేదీ శనివారం ఉదయం ప్రతి పంచాయతీలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయం మేరకు ఆయా గ్రామాల్లో ప్రతీ పంచాయతీ లో పార్టీ ఆవిర్భావ కార్యక్రమాలు నిర్వహించాలని ఆపార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆయాకార్యమాలు తరువాత సాయంత్రం 3.30 ని:లకు రామచంద్రపురం జనసేన పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి ఆలయంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపించనున్నారు. అనంతరం అన్నయ్యపేట గ్రామంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల్లో బాగంగా రామచంద్రపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ జెండా స్తూపం ఆవిష్కరణ చేయడం జరుగుతుందని పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దీంతో పార్టీ శ్రేణులు ఆయా కార్యక్రమాలు ఏర్పాటుపై బిజీబిజీగా ఉన్నారు.

## కోలంక పి ఎ సి ఎస్ నందు మోదీ లైవ్ ప్రోగ్రామ్




కాజులూరు, మార్చి13(శ్రీచక్ర)భారత్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొన్న పి.ఎం కిషన్ అన్నదాత సుఖీభవ పథకాలు లైవ్ ప్రోగ్రామ్ కోలంక సొసైటి నందు నిర్వహించారు. కేంద్రప్రభుత్వంఆదేశాలుమేరకు ప్రాథమిక వ్యవసా య సహకార పరపతి సంఘం,కోలంకలో ఈ కార్యక్రమం కోలంక సొసైటీ అధ్యక్షులుబొండావెంకట నరసింహ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు బొండా వెంకన్న,సొసైటీ సి ఈ ఓ బొండా రామన్న, అగ్రికల్చర్ అసిస్టెంట్ నాగ సత్య సాయి ప్రసన్న, దంతులూరి రామభద్ర రాజు, దాట్ల సత్యనారా యణ రాజు రైతులు, ప్రజలు, కోలంక సొసైటీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వంటగ్యాస్ సరఫరాపై ప్రజలు వదంతులు నమ్మవద్దు

**ఇరాన్ యుద్ధం కారణంగా అంతరాయం లేదు**

**కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు**

**ద్రాక్షారామంలో ఇండేన్ గ్యాస్ ఏజెన్సీని సందర్శించిన బిజెపి శ్రేణులు**




కాజులూరు, మార్చి 13 (శ్రీచక్ర) గృహలకు సరఫరా చేసే వంట గ్యాస్ పై, కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలు, ప్రజలను మోసం చేయడానికే అని అలాంటి వదంతులు నమ్మ వద్దని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు అన్నారు.ఈమేరకు ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ చైనా యుద్ధం కారణంగా గ్యాస్ సరపరా నిలిచిపోయిందని గ్యాస్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రతిపక్షాలు కాంగ్రెస్ వాదులు నానా రాద్ధాంతం చేస్తున్నారని, ఇది ముమ్మాటికి నిజం కాదని, ప్రజలు అలాంటి వదంతులు నమ్మొద్దని, వీరబాబు అన్నారు, రామచంద్రపురం నియోజకవర్గం ద్రాక్షారామం లో ఇండియన్ గ్యాస్ ఏజెన్సీని సందర్శించి, ఈసంధర్బంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. డైలీ బుకింగ్ 250 గా ఉండే సంఖ్య ఇప్పుడు అపోహల కారణంగా 700 కి చేరుకోవడం, అధిక బుకింగ్ వల్ల ఒకరోజు బుక్ చేసుకున్న వారికి, మరుసటి రోజే ఇవ్వడం జరుగుతుందన్నారు.గ్యాస్ సరఫరాలో వేరే ఇబ్బంది ఏమీ లేవని గ్యాస్ ఏజెన్సీ మేనేజ్మెంట్ తెలియజేశారని వీరబాబు పేర్కొన్నారు.ప్రజలు ఏమాత్రం వదంతులు నమ్మవద్దు అని గృహ వంటగ్యాస్ అందరికీ కొరత లేకుండా అందుబాటులో ఉండేలా నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు .అలాగే జిల్లాలోకూడా అధికార యంత్రాంగం వంట గ్యాస్ కి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దాక్షారామ రూరల్ మండలం అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వాడ్రేవు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు సదుపాయం

శ్రీశైలం (విచక్షణ ప్రతినిధి) ఉగాది మహోత్సవాల సందర్భంగా వేలాది మంది భక్తులు క్షేత్రానికి చేరుకుంటున్నారు. భక్తులు సౌకర్యార్థం వారు దిగినచోటు నుంచి ఆయా ప్రదేశాలు వెళ్ళేందుకు దేవస్థానం ఉచిత బస్సు సదుపాయాన్ని కల్పించింది. ఈ బస్సులు కైలాసద్వారం నుండి శ్రీశైలం వరకు నడపబడుతున్నాయి. అదేవిధంగా నందిగుడి సర్కిల్ నుంచి ప్రారంభమై గణేశసదన్, సెంట్రల్ పార్కింగ్, విభూతిమఠం జంక్షన్, మల్లమ్మకన్నీరు, శివాజీస్ఫూర్తికేంద్రం, రుద్రాపార్కు, సిద్ధరామప్పకొలను, పాతాళగంగరోడ్డు, ప్రైవేటు సత్రాల మీదుగా మరల నందిగుడి సర్కిల్‌కు చేరుకుంటాయి. అలాగే భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని శిఖరేశ్వరం నుంచి కూడా బస్సును శ్రీశైలానికి బస్సును నడపబడుతున్నది. కాగా భక్తులరద్దీని ( 13.03.2026 నుండి 15వ తేదీ వరకు 6 ఉచిత బస్సుల నడపబడుతున్నాయి. 16వ తేదీ నుంచి 19వ తేదీ వరకు కూడా ఎనిమిది బస్సులను నడపడం జరుగుతుంది.



## కాజులూరు మండలంలో పది పరీక్షాకేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి

**మాస్ కాఫింగ్ కు అవకాశం లేకుండా నిఘా పెట్టాలి**

**కాజులూరు మండలంలో మూడు సెంటర్లు 576 మంది విద్యార్థులు**

కాజులూరు, మార్చి 13( శ్రీచక్ర)ఈనెల 16 వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న పదివతరగతి పరీక్షా కేంద్రాల్లో మాస్ కాఫింగ్ కు అవకాశం లేకుండా సిసి కెమెరాలు ఏర్పాటు చేసి మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడాలని కాజులూరు మండలంలో పలువురు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత అదికారులను కోరుతున్నారు.మండలానికి ఇద్దరు ఎంఈఓలు అయినా సమాచారం ఇవ్వరు అన్న కథనానికి రామచంద్రపురం నియోజకవర్గంలో విద్యార్థుల తల్లిదండ్రులు తోపాటు ప్రజాప్రతినిధులు నుండి మంచి స్పందన లభించింది.అలాగే పలువురు ఉపాధ్యాయులు సైతం ఈ కథనాన్ని సమర్థించారు.మండల పరిదిలో కాజులూరు,కుయ్యేరు,గొల్లపాలెం హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరిక్షాకేంద్రాల్లో మొత్తం 576 మంది విద్యార్థిని విద్యార్థులు 14 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి వివిధ గ్రామాల నుండి విద్యార్థులు పరిక్షలకు హాజరుకానున్నారు.ఇందులో మండలకేంద్ర మైన కాజులూరు పరిక్షాకేంద్రాలో ఐతపూడి,శీల,పెనుమళ్ళ,కాజులూరు, ప్రభుత్వ పాఠశాలలతోపాటు కాజులురులో గల వినాయక హైస్కూల్ నుంచి 22 , శ్రీ కోటి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నుంచి 6 మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాల నుంచి, మొత్తం 267 మంది విద్యార్థిని విద్యార్థులు కాజులూరు పరిక్షాకేంద్రానికి హాజరుకానున్నారు.అలాగే కుయ్యేరు పరిక్షా కేంద్రంలో పల్లిపాలెం, కుయ్యేరు,కోలంక ఎస్ డి వి ఆర్ ఆర్ హెచ్ ఎస్, పాఠశాలలతోపాటు కోలంకలో గల వింగ్స్ హైస్కూల్ నుంచి 6 గురు విద్యార్థులుతో కలిపి మొత్తం 138 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు కానున్నారు.అదేవిదంగా గొల్లపాలెం సెంటర్లో తనుకువాడ, గొల్లపాలెం,మంజేరు ప్రభుత్వ పాఠశాలలతోపాటు గొల్లపాలెంలో గల శ్రీ నవోదయ ఇంగ్లీష్ మీడియం ప్రైవేటు హైస్కూల్ నుంచి 36 మంది విద్యార్థులు , మొత్తం ఈ సెంటర్లో 171 మంది విద్యార్థిని విద్యార్థులు వెరసి మూడు సెంటర్లు నందు 576 మంది విద్యార్థులు పరిక్షలకు హాజరుకానున్నారు.ఇదిఇలాఉండగా గత సంవత్సరం ఆయా కేంద్రాల్లో మాస్ కాఫింగ్ జరుగుతోందని వదంతులు రావడంతో కాకినాడ డిఇఓ సైతం అప్పట్లో ఆకస్మికంగా తనిఖీలు చేసిన సంగతి తెలిసిందే.అయితే అలాంటి వదంతులకు అవకాశం లేకుండా సంబంధిత విద్యాశాఖ అధికారులు ముందుగానే స్పందించి ఆయా పరిక్షాకేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి వదంతులకు అవకాశం లేకుండా చేయాలని కోరుతున్నారు.



# "గోధుమ రవ్వ ఉప్మా" ఇలా చేస్తే ఇంటిల్లిపాది లొట్టలేయాల్సిందే..!



గోధుమ రవ్వ ఉప్మా . దక్షిణ భారతదేశంలో చాలా ప్రసిద్ధి చెందిన ఆరోగ్యకరమైన అల్పాహారం. ఇది సులభంగా తయారవ్వడమే కాకుండా శరీరానికి అవసరమైన పలు పోషకాలను అందిస్తుంది. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారికి, అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవాల్సిన వారికి ఇది మంచి ఆహారంగా భావిస్తారు. గోధుమ రవ్వలో ఫైబర్, ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు సమతుల్యంగా ఉండటం వల్ల ఇది ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉంచుతుంది. గోధుమ రవ్వ ఉప్మా తయారు చేయడం చాలా సులభం. ఇంట్లో అందుబాటులో ఉండే సాధారణ పదార్థాలతోనే ఇది రుచికరంగా తయారవుతుంది. ఇందులో కూరగాయలు కలిపితే రుచి పెరగడంతో పాటు పోషక విలువలు కూడా మరింత పెరుగుతాయి. ఉదయం అల్పాహారంగా మాత్రమే కాకుండా సాయంత్రం తేలికపాటి భోజనంగా కూడా దీన్ని తీసుకోవచ్చు. అయితే ఎక్కువ మంది ఉప్మా తినడానికి ఇష్టపడరు. కానీ ఇప్పుడు చెప్పే విధంగా ట్రై చేస్తే మాత్రాం మొత్తం లాగించేస్తారు. ఈ టేస్టీ రెసిపీ ఈజీగా ఎలా చేయాలో మీకోసం ప్రత్యేకంగా.. ఇలా చేసి తింటే రుచి మాత్రమేనా ఆరోగ్యం కూడా" కావలసిన పదార్థాలు.. గోధుమ రవ్వ - 1 కప్పు నీళ్లు - 2.5 నుండి 3 కప్పులు ( మెత్తగా రావాలంటే - 3 కప్పులు, పొడిపొడిగా రావాలంటే - 2.5 కప్పులు ) నూనె లేదా నెయ్యి - 2 టేబుల్ స్పూన్లు ఆవాలు - 1 టీ స్పూన్ జీలకర్ర - 1 టీ స్పూన్' మినపప్పు - 1 టీ స్పూన్ శనగపప్పు - 1 టీ స్పూన్ ఉల్లిపాయ - 1 (సన్నగా తరిగినది) పచ్చిమిర్చి - 2 నుంచి 3 (చీల్చినవి) అల్లం ముక్కలు - 1 టీ స్పూన్ క్యారెట్ - 1 చిన్నది (తరిగినది) పచ్చి బఠానీలు - 2 టేబుల్ స్పూన్లు కరివేపాకు - కొద్దిగా ఉప్పు - రుచికి సరిపడా కొత్తిమీర - కొద్దిగా (తరిగినది) నిమ్మరసం - 1 టీ స్పూన్ జీడిపప్పు లేదా పల్లీలు - కొద్దిగా (రుచికి) తయారీ విధానం.. ముందుగా ఒక బాణలిలో కొద్దిగా నెయ్యి వేసి గోధుమ రవ్వను స్వల్ప మంటపై దోరగా వేయించాలి. రవ్వ నుండి మంచి వాసన వచ్చేవరకు కలుపుతూ వేయించడం చాలా ముఖ్యం. ఇలా వేయించడం వల్ల ఉప్మా తయారయ్యేటప్పుడు రవ్వ ఉండలు కట్టకుండా మెత్తగా ఉడుకుతుంది. (వేయించిన రవ్వను ఒక పాత్రలోకి తీసి పక్కన పెట్టుకోవాలి.) అదే బాణలిలో నూనె లేదా నెయ్యి వేసి వేడి చేయాలి. తరువాత ఆవాలు, జీలకర్ర వేసి చిటపటలాడనివ్వాలి. ఆపై మినపప్పు, శనగపప్పు వేసి స్వల్పంగా దోరగా వేయించాలి. తర్వాత కరివేపాకు, పచ్చిమిర్చి, అల్లం ముక్కలు వేసి తాలింపు మంచి సువాసన వచ్చే వరకు కలపాలి. ఇప్పుడు తరిగిన ఉల్లిపాయలు బాణలిలో వేసి స్వల్పంగా మగ్గే వరకు వేయించాలి. క్యారెట్ ముక్కలు, పచ్చి బఠానీలు వంటి కూరగాయలను కలిపి కొన్ని నిమిషాలు మగ్గనివ్వాలి. (కూరగాయలు కొద్దిగా ఉడికితే ఉప్మాకు మంచి రుచి, రంగు వస్తాయి.) కూరగాయలు మగ్గిన తర్వాత అవసరమైన పరిమాణంలో నీళ్లు పోయాలి. రుచికి సరిపడా ఉప్పు వేసి నీరు బాగా మరిగే వరకు వేచి ఉండాలి. (నీరు మరుగుతున్నప్పుడు మంటను కొంచెం తగ్గించాలి) ఇప్పుడు ముందుగా వేయించి పెట్టుకున్న గోధుమ రవ్వను నెమ్మదిగా బాణలిలో పోస్తూ కలుపుతూ ఉండాలి. ఇలా కలపడం వల్ల రవ్వ ఉండలు కట్టకుండా సమంగా ఉడుకుతుంది. (ఈ దశలో మంట తక్కువగా ఉంచడం మంచిది.) రవ్వను కలిపిన తర్వాత బాణలికి మూత పెట్టి తక్కువ మంటపై సుమారు 10 నుంచి 12 నిమిషాల పాటు ఉడికించాలి. నీరు పూర్తిగా ఆవిరైపోయి రవ్వ మెత్తగా ఉడికినప్పుడు ఉప్మా సిద్ధమవుతుంది. చివరగా కొద్దిగా నెయ్యి వేసి సన్నగా తరిగిన కొత్తిమీర చల్లాలి. బాణలిని స్టవ్ నుండి దించి ఐదు నిమిషాలు మూతపెట్టి ఉంచితే ఉప్మా మరింత పొడిపొడిగా రుచిగా తయారవుతుంది. చిట్కాలు.. ఉప్మాను మరింత రుచిగా చేయాలంటే చివర్లో కొద్దిగా నిమ్మరసం కలపవచ్చు. కొంతమంది వేయించిన జీడిపప్పు లేదా పల్లీలు కూడా కలుపుతారు. ఇది ఉప్మాకు ప్రత్యేకమైన రుచిని ఇస్తుంది. అలాగే కొబ్బరి తురుము కొద్దిగా చల్లితే కూడా చాలా బాగుంటుంది. ఎలా వడ్డించాలి? గోధుమ రవ్వ ఉప్మాను వేడిగా వడ్డిస్తేనే మంచి రుచి ఉంటుంది. దీనిని అల్లం పచ్చడి, కొబ్బరి పచ్చడి లేదా పెరుగు తో తింటే మరింత రుచిగా ఉంటుంది. ఆరోగ్యకరమైన, తేలికైన మరియు పోషకవిలువలతో కూడిన అల్పాహారంగా గోధుమ రవ్వ ఉప్మా ప్రతి ఇంట్లో సులభంగా తయారుచేసుకునే వంటకం.



# పాలకూర రాగి ఇడ్లీ.. ఇలా చేసి తింటే రుచి మాత్రమేనా ఆరోగ్యం కూడా



పాలకూర రాగి ఇడ్లీ చాలా ఆరోగ్యకరమైన అల్పాహారంగా చెబుతారు. రాగి, పాలకూర శరీరానికి కావలసిన అనేక పోషకాలను అందిస్తాయి. ముఖ్యంగా రాగిలో క్యాల్షియం ఎక్కువగా ఉండటం వల్ల ఇది ఎముకలకు బలం చేకూరుస్తుంది. రాగిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి రాగి చాలా మంచి ఆహారం. రాగిలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. పాలకూర రాగి ఇడ్లీలు పాలకూరలో ఐరన్ అధికంగా ఉండడం వల్ల రక్తహీనత సమస్యను తగ్గించి మనం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఇక పాలకూరలో ఉండే పోషకాలు విటమిన్లు, ఖనిజాలు మన శరీరానికి శక్తిని అందించి ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. అందుకే పాలకూర రాగి ఇడ్లీలను పిల్లలు, పెద్దలు, డయాబెటిస్ ఉన్నవారు కూడా ఇష్టంగా తినొచ్చు. పాలకూర రాగి ఇడ్లీ ని ఏవిధంగా తయారు చేయాలో ప్రస్తుతం తెలుసుకుందాం. కావలసిన పదార్థాలు రాగి పిండి- ఒక కప్పు ఇడ్లీ రవ్వ- ఒక కప్పు పెరుగు- ఒక కప్పు పాలకూర - ఒక కప్పు సన్నగా తరిగినది ఉప్పు- రుచికి సరిపడా పచ్చిమిర్చి- రెండు జీలకర్ర- అర స్పూను బేకింగ్ సోడా- చిటికెడు తయారీ విధానం ముందుగా ఒక గిన్నెలో రాగి పిండి, ఇడ్లీ రవ్వ, పెరుగు వేసి బాగా కలుపుకోవాలి. ఇడ్లీ మిశ్రమంలా మరీ పలచగా లేకుండా, మరీ చిక్కగా లేకుండా చూసుకొని కలుపుకోవాలి. అవసరం అయితే కొంచెం నీళ్లు కూడా యాడ్ చేసుకోవచ్చు. ఇప్పుడు పాలకూర, అల్లం, పచ్చిమిర్చిలను సన్నగా తురిమి కానీ, మిక్సీ జార్లో మిక్సీ చేసుకుని ఇడ్లీ మిశ్రమంలో కలపాలి. సింపుల్ గా టేస్టీగా ఉండే క్యాబేజీ ఫ్రై చిటికెలో చేసెయ్యండి!

# ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్‌లో వండిన అన్నం తింటున్నారా- ఇది తెలుసుకోవాల్సిందే..!!




ఇటీవల ఎక్కువమంది ఎలక్ట్రికల్ రైస్ కుక్కర్‌లోనే అన్నం వండుతున్నారు. ఈ అలవాటు ఇప్పుడు పల్లెలకు కూడా తాకింది. ఎలక్ట్రిక్ కుక్కర్‌ను ఉపయోగించడం వల్ల సాంప్రదాయిక పద్ధతిలో వంటకు ఖర్చయ్యే సమయం, శ్రమ రెండూ తగ్గుతాయి. అయితే, ఎలక్ట్రిక్ కుక్కర్ లో వండిన ఆహారం ఆరోగ్యానికి మంచిదేనా.. నష్టం చేస్తుందా.. ఈ సందేహం అనేక మందిలో ఉంది. దీని పైన నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. అనుకూలతలతో పాటుగా ప్రతికూలతలు ఉన్నాయని స్పష్టం చేస్తున్నారు.ఎలక్ట్రిక్ కుక్కర్ లో అన్నం వండటం వలన కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి. అదే సమయంలో ఆరోగ్య పరంగా నష్టాలు ఉన్నాయని హెచ్చరిస్తున్నారు. ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్‌లో ఎక్కువ సేపు అన్నం ఉడికించడం వల్ల కొన్ని ముఖ్యమైన పోషకాలు, విటమిన్లు (విటమిన్ ః, అ వంటి) కొంత మేర నష్టపోవచ్చు. వంటల్లో అల్యూమినియం పాత్రలు వాడకపోవడమే మంచిది. ముఖ్యంగా ఎలక్ట్రికల్ రైస్ కుక్కర్‌లో వండిన అన్నం తినడం వల్ల అతి చిన్న వయసులోనే కాళ్లనొప్పులు, కీళ్ల నొప్పులు, నడుం నొప్పి వస్తుందని వైద్యులు చెబుతున్నారు. లక్ట్రికల్ రైస్ కుక్కర్ పాత్ర టాక్సిన్ మెటల్‌తో తయారవుతుంది. ఇందులో అన్నం ఉడికించడం వల్ల అందులోని పోషకాలు కనుమరుగవుతాయి. నాన్ స్టిక్ కోటింగ్ ఉన్న రైస్ కుక్కర్లను అస్సలు వాడొద్దని వైద్య నిపుణులు చెబుతున్నారు.

### ఎలక్ట్రిక్ కుక్కర్ వినియోగంలో జాగ్రత్తలు

కాగా, నాన్ స్టిక్ వస్తువులను వినియోగించి వంట చేసే సమయంలో అందులోంచి ప్రమాదకరమైన కెమికల్స్ విడుదలవుతాయి. ఇవి క్యాన్సర్‌కు కారకాలుగా మారే అవకాశం ఉంది. సాధ్యమైనంత వరకు ఎలక్ట్రికల్ రైస్ కుక్కర్లను వాడకపోవడం మంచిది. రాగి సంకటి, రాగి జావ, జొన్న రొట్టెలు, కొర్రలతో అల్పాహారం చేసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకునే ప్రయత్నం చేయాలి. అన్నం త్వరగా వండాలనుకున్నప్పుడు ప్రెజర్ కుక్కర్‌లో వండితే ఆరోగ్యానికి మేలు. కరెంట్ ఆధారంగా ఉడికిన ఆహారం తీసుకోకపోవడమే మంచిది. ఇక.. మట్టిపాత్రలు, లేదా స్టీల్ పాత్రల్లో అన్నం ఉడికించి తీసుకోవడం మేలు. మట్టిపాత్రల్లో అన్నం ఉడికించడం వల్ల మట్టిలోని పోషకాలు ఆహారానికి మరింత రుచిని ఇస్తాయి. ప్రెజర్ కుక్కర్‌లో అన్నం ఉడికించడం వల్ల పోషకాలు ఆవిరి రూపంలో కరిగిపోకుండా ఉంటాయని నిపుణులు వెల్లడించారు.

# అటుకులు.. చెప్పలేనన్ని ప్రయోజనాలు



అత్యంత ప్రియమైన అల్పాహారాల్లో అటుకులు ఒకటి. పోహాగా పిలుస్తారు. ఇది రుచికరమైన అల్పాహారంగానే కాకుండా సాయంత్రం వేళల్లో తేలికపాటి స్నాక్‌గా కూడా ఎంతో బాగుంటుంది. దీనిని తయారు చేయడం సులభం. ఇది అనారోగ్యకరమైన జంక్ ఫుడ్‌లకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా తీసుకోవచ్చు. పోహా తక్కువ కేలరీలను కలిగి ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి మంచి ఎంపిక. ఐరన్, పీచుపదార్థం, విటమిన్‌ల వంటి ముఖ్యమైన పోషకాలతో ఇది నిండి ఉంటుంది. క్యారెట్, బఠానీలు, వేరుశనగ, కరివేపాకు వంటి కూరగాయలను చేర్చడం ద్వారా దీని రుచి, పోషక విలువలను పెంచుకోవచ్చు. స్పైసీ భుజియా, చట్నీ జోడించి ఆరోగ్యకరమైన భోజనాన్ని ఆస్వాదించవచ్చు. పోహా ఆరోగ్య ప్రయోజనాలను ఇప్పుడు చూద్దాం. 1. రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ: పోహాలో పీచుపదార్థం అధికంగా ఉండటం వల్ల రక్తంలో చక్కెర నెమ్మదిగా విడుదలై, రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నియంత్రిస్తుంది. ఇది మధుమేహ రోగులకు ఎంతో మేలు చేస్తుంది. దీనికి భిన్నంగా సాధారణ బియ్యం రక్తంలో చక్కెరను అకస్మాత్తుగా పెంచుతుంది. 2. తక్కువ కేలరీలు: బరువు తగ్గాలని ప్రయత్నించే వారికి పోహా సరైన ఎంపిక. దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి, దాదాపు 76.9 శాతం వరకు కార్బోహైడ్రేట్లు, తక్కువ స్థాయిలో కొవ్వు ఉంటాయి. పోహాలోని పీచుపదార్థం ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని ఇవ్వడం వల్ల అతిగా తినడాన్ని తగ్గిస్తుంది. 3. ఐరన్‌కు మంచి మూలం: పోహాలో సహజంగా ఐరన్ కంటెంట్ ఉంటుంది. ఇది శరీరంలో ఐరన్ లోపాన్ని నివారించడానికి సహాయపడుతుంది. గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు ఎక్కువ ఐరన్ అవసరం కాబట్టి. ఇది వారికి ఒక చక్కని ఎంపిక. 4. ప్రోబయోటిక్ ప్రయోజనాలు: పోహాను ప్రీబయోటిక్, ప్రోబయోటిక్ ఆహారంగా కూడా పరిగణిస్తారు. పోహాను తయారుచేసే ప్రక్రియలో, దాన్ని కొట్టి ఎండబెట్టిన తర్వాత పులియబెడతారు. ఈ పులియబెట్టే ప్రక్రియలో కొన్ని ప్రోబయోటిక్ బ్యాక్టీరియాలు చదును చేసిన ధాన్యాలకు అంటుకుంటాయి. ఇది ప్రోబయోటిక్ ఆహారంగా చౌకైన ఎంపికగా నిలుస్తుంది. 5. కడుపునకు తేలిక: పోహా ప్రయోజనాల్లో ఒకటి కడుపునకు తేలికగా ఉండటం. సులభంగా జీర్ణం అవ్వడం. అందుకే ఇది అల్పాహారం, సాయంత్రం స్నాక్స్‌కు సరైన ఎంపికగా పరిగణిస్తారు. పోహా తిన్న తర్వాత ఉబ్బరంగా అనిపించదు. పైగా ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంటుంది. 6. కార్బోహైడ్రేట్లకు మంచి మూలం: పోహా కడుపునకు తేలికగా ఉండి, సులభంగా జీర్ణం అవుతుంది. కాబట్టి, పేగు ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఉబ్బరాన్ని నివారిస్తుంది. కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉండటం వల్ల ఇది ఎనర్జీకి మంచి మూలం. మధుమేహంతో ఉన్నవారికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

# సింపుల్ గా టేస్టీగా ఉండే క్యాబేజీ ఫ్రై చిటికెలో చేసెయ్యండి!



క్యాబేజీ ఆరోగ్యానికి చాలా మంచిది. క్యాబేజీలో విటమిన్లు, ఖనిజాలు మరియు ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ సి, విటమిన్ కే, ఫైబర్, ఫోలేట్, పొటాషియం, కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్లు క్యాబేజీలో ఉంటాయి. క్యాబేజీలో సుమారు 25 క్యాలరీలు మాత్రమే ఉంటాయి. ఇందులో నీటి శాతం కూడా ఎక్కువగా ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారికి బెస్ట్ క్యాబేజీ ఫ్రై అందుకే దీనిని ఆరోగ్యకరమైన ఆహారంగా చెబుతారు. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారికి క్యాబేజీ కూర చాలా మంచిది. ప్రస్తుతం మనం రుచికరమైన క్యాబేజీ ఫ్రై ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం. ఈ విధానంలో తయారు చేసుకుంటే అసలే క్యాబేజీ తినని వారు కూడా చాలా ఇష్టంగా తింటారు. మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తా సేవలు జ్యోతిష్య సేవలు క్రీడ క్రీడా వార్తలు అంతర్జాతీయ వార్తలు విశ్లేషణ కావలసిన పదార్థాలు క్యాబేజీ ? 2 కప్పులు (సన్నగా తరిగింది) పచ్చిమిర్చి ? 4 అల్లం వెల్లుల్లి పేస్ట్ - ఒక స్పూను వెల్లుల్లి ? 3 రెబ్బలు ఆవాలు ?ా స్పూన్ జీలకర్ర ?ా స్పూన్ కరివేపాకు ? కొద్దిగా పసుపు ? చిటికెడు ఉప్పు ? తగినంత నూనె ? 2 టేబుల్ స్పూన్ ధనియాల పొడి- ఒక స్పూను కొత్తిమీర ? కొద్దిగా తయారీ విధానం ముందుగా స్టవ్ వెలిగించి, స్టవ్ పైన పాన్ పెట్టుకుని, పాన్లో రెండు స్పూన్ల నూనె వేసి, నూనె వేడి అయిన తర్వాత ఆవాలు, జీలకర్ర, కొద్దిగా కరివేపాకు వేసి చిటపటలాడించాలి. ఆపై అందులో కట్ చేసి పెట్టుకున్న పచ్చిమిరపకాయలు, క్యాబేజీ వేసి బాగా కలియబెట్టి మూత పెట్టకుండా ఫ్రై చేయాలి. మధ్య మధ్యలో కలుపుతూ క్యాబేజీ బాగా మగ్గనివ్వాలి. రుచికరమైన క్యాబేజీ ఫ్రై రెడీ అందులో చిటికెడు పసుపు, రుచికి తగినంత ఉప్పు వేసి మళ్లీ కలియబెట్టి, మగ్గనివ్వాలి.. కచ్చాపచ్చాగా దంచుకున్న వెల్లుల్లిని, కాస్త ధనియాల పొడిని వేసి కలిపి

# "బంగాళదుంప?మిల్ మేకర్ కర్రీ" ఎప్పుడైనా ట్రై చేశారా..?

బంగాళదుంపతో చేసే వంటకాలు అంటే పిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ చాలా ఇష్టం. ఫ్రైగా చేసినా, కూరగా వండినా, కుర్మాగా చేసినా... ఏ రూపంలో చేసినా బంగాళదుంప రుచి ప్రత్యేకంగా ఉంటుంది. బిర్యానీ, పులావ్, చపాతీ, రోటీ, అన్నం-ఏ వంటకంతో కలిపినా ఇది అద్భుతంగా సరిపోతుంది. అలాంటి రుచికరమైన వంటకాలలో ఒకటి బంగాళదుంప-మిల్ మేకర్ కర్రీ. మిల్ మేకర్ లేదా సానీఎజీ ఇష్ట్రబీనిఎబతో చేసే ఈ కర్రీ ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ప్రోటీన్ అధికంగా ఉండటం వల్ల ఇది పోషకాహారంగా కూడా భావిస్తారు. ఉల్లిపాయలు, టమోటాలు, మసాలా దినుసులతో తయారయ్యే ఈ కూర చికెన్ లేదా మటన్ కర్రీకి మంచి శాఖాహార ప్రత్యామ్నాయంగా చెప్పవచ్చు. అన్నం, రోటీ, పులావ్, నాన్ లేదా చపాతీతో ఈ కర్రీ ఎంతో రుచిగా ఉంటుంది. ఈ టేస్టీ టేస్టీ కర్రీ ఎలా చేయాలో మీకోసం ప్రత్యేకంగా.. మరిన్ని కనుగొనండి జాతీయ వార్తలు ప్యాకేజీ విద్య, ఉద్యోగ సేవలు మనీ సేవలు ట్రావెల్ గైడ్స్ వాతావరణ సమాచార సేవలు " కావలసిన పదార్థాలు.. మిల్ మేకర్ (సోయా చంక్స్) - 1 కప్పు బంగాళదుంపలు - 1 నుంచి 2 (మధ్యస్థ పరిమాణం, ముక్కలుగా కోసినవి) ఉల్లిపాయ - 1 (సన్నగా తరిగినది) టమోటాలు - 2 (పేస్ట్ లేదా సన్నగా తరిగినవి) అల్లం వెల్లుల్లి పేస్ట్ - 1 టీస్పూన్ కారం పొడి - 1 నుంచి 2 టీస్పూన్లు పసుపు - అర టీస్పూన్ ధనియాల పొడి - 1 టీస్పూన్ గరం మసాలా - అర టీస్పూన్ ఉప్పు - రుచికి సరిపడా నూనె - 2 టేబుల్ స్పూన్లు పోపు దినుసులు - ఆవాలు, జీలకర్ర, బిర్యానీ ఆకు, చెక్క కొత్తిమీర - కొద్దిగా (అలంకరణ కోసం) తయారీ విధానం.. ప్రయాణికులకు ఎఖీఉఅ షాక్" మొదట సోయా చంక్స్‌ను సిద్ధం చేయాలి. ఒక పాత్రలో వేడి నీరు తీసుకుని అందులో సోయా చంక్స్‌ను 10 నుంచి 15 నిమిషాలు నానబెట్టాలి. తర్వాత వాటిని బాగా పిండి అదనపు నీటిని తీసివేసి పక్కన పెట్టుకోవాలి.నూనె వేడయ్యాక ఆవాలు, జీలకర్ర, బిర్యానీ ఆకు, చెక్క వంటి పోపు దినుసులు వేసి వేయించాలి. తరువాత సన్నగా తరిగిన ఉల్లిపాయలను వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. ఉల్లిపాయలు బాగా వేగిన తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి కొద్దిసేపు వేపాలి. ఇప్పుడు టమోటా పేస్ట్ లేదా తరిగిన టమోటాలు వేసి కలపాలి. తరువాత పసుపు, కారం పొడి, ధనియాల పొడి, ఉప్పు వేసి మసాలా బాగా కలిసే వరకు ఉడికించాలి. మసాలా నుండి నూనె పైకి తేలే వరకు వేయిస్తే కూరకు మంచి రుచి వస్తుంది. తర్వాత బంగాళదుంప ముక్కలు, నానబెట్టిన మిల్ మేకర్ వేసి బాగా కలపాలి. అవసరమైతే కొద్దిగా నీరు పోసి మూత పెట్టి 10 నుంచి 15 నిమిషాల వరకు బంగాళదుంపలు మెత్తగా అయ్యే వరకు ఉడికించాలి. చివరిగా గరం మసాలా చల్లి కలపాలి. కొత్తిమీర తరిగి పై నుంచి చల్లాలి.


# స్పోర్ట్స్ న్యూస్

## ఐపీఎల్2026 ధోనికి చివరి సీజన్ కావచ్చు: ఇర్ఫాన్ పఠాన్



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో చాలా జట్లు ఉన్నప్పటికీ చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు చాలా ప్రత్యేకమైనవి. కారణం.. ఆ రెండు జట్ల తరపున టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని, స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఐపీఎల్ ప్రారంభం నుంచి ధోని సీఎస్కేతో తన ప్రయాణం స్టార్ట్ చేశాడు. చెన్నైకి ఐదు సార్లు ఐపీఎల్ టైటిల్స్‌ను సైతం అందించాడు. అతడు లేని సీఎస్కే జట్టును ఎవరు ఊహించలేరు. త్వరలో జరగనున్న ఐపీఎల్ 2026 సీజన్‌లో కూడా సీఎస్కే స్టార్ ధోని క్రికెట్ ప్రియులను అలరించనున్నాడు. అయితే ఈ సీజనే ఆయనకు చివరిది కావచ్చుట. ఇదే విషయాన్ని టీమిండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ వెల్లడించాడు.తాజాగా జియో హాట్‌స్టార్‌తో ఇర్ఫాన్ మాట్లాడుతూ..' ధోని లేకుండా సీఎస్కే, ఐపీఎల్‌లను ఊహించడం కష్టము. అతన్ని పసుపు జెర్సీలో చూసే చివరి సీజన్ ఇదే కావచ్చు. ఇక నుంచి చెన్నై జట్టులోని అందరినీ ఒకచోట చేర్చడమే ధోని పాత్ర. సంజు శాంసన్, రుతురాజ్‌లను చెన్నై ఫ్రాంచైజీకి భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దడంలో ధోని సహాయం చేస్తాడు' అని ఇర్ఫాన్ అభిప్రాయపడ్డారు.'ఐపీఎల్‌లో ధోని ఎన్ని మ్యాచులు ఆడతాడో నాకు కచ్చితంగా తెలియదు. కానీ డ్రెస్సింగ్ రూమ్‌లో అతని అనుభవం మాత్రం జట్టుకు చాలా సహాయపడుతుంది. సంజు కూడా సీఎస్కే జట్టులో భాగం కావడంతో ప్రయోజనం పొందుతాడు. ఇప్పటికే రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్ గా ఉన్నాడు. కానీ ఇద్దరు లేదా ముగ్గురు వ్యక్తులను భవిష్యత్తు కోసం ధోని, సీఎస్కే జట్టు సిద్ధం చేస్తున్నారు. అలానే ఈ సారి టైటిల్ గెలిచి.. ధోనికి పరిపూర్ణంగా వీడ్కోలు పలకాలని సీఎస్కే ఆటగాళ్లు, యాజమాన్యం చూస్తారు' అని ఇర్ఫాన్ పఠాన్ తెలిపాడు.ఇప్పటివరకు చెన్నై సూపర్ కింగ్స్ ఐదు(2010, 2011, 2018, 2021, 2023) సార్లు ఐపీఎల్ టైటిల్‌ను గెలిచింది. వీటిల్లో ఎక్కువ టైటిల్స్ కు ధోని నాయకత్వం వహించాడు. ధోని ఆధ్వర్యంలో చెన్నై 14 సీజన్లలో 12 సార్లు ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. ఈ సీజన్‌లో గెలిచి ఆరో టైటిల్‌ను తమ ఖాతాలో వేసుకోవాలని ఆ జట్టు పట్టుదలతో ఉంది.

## టీ20 ప్రపంచ కప్ 2026ను టీమిండియా ఘనంగా ముగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్..



టీ20 ప్రపంచ కప్ 2026ను టీమిండియా ఘనంగా ముగించిన విషయం తెలిసిందే. వరుసగా రెండోసారి, ఓవరాల్‌గా మూడోసారి ఈ పొట్టి ప్రపంచ కప్‌ను టీమిండియా సగర్వంగా ముద్దాడి చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో తాజాగా టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. కప్ గెలవడంపై స్పందించాడు. ఫ్యాన్స్‌కు కృతజ్ఞతలు తెలిపాడు. దీనికి సంబంధించిన ఓ వీడియోను బీసీసీఐ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.'డియర్ టీమిండియా ఫ్యాన్స్.. మీ అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ మద్దతు, దీవెనల వల్లే కప్పు సాధించగలిగాం. ఇది కేవలం మా విజయం మాత్రమే కాదు.. యావత్ భారత దేశ విజయం. ఈ కప్పు.. చేతిలో బ్యాట్, బాల్ పట్టుకుని భవిష్యత్తును ఊహించుకుంటూ కలలు కంటున్న చిన్నారులది. ఈ విజయం స్టేడియాల్లో పోటెత్తిన అభిమానులది. ఈ విజయం మాకు మద్దతు తెలిపిన ఫ్యాన్స్ అందరిదీ. మీ ప్రేమ, ప్రార్థనలు ఈ కప్పును తిరిగి గెలిచే శక్తిని మాకు ప్రసాదించాయి. ఇండియాలో క్రికెట్ అంటే కేవలం ఆట కాదు.. అదో ఎమోషన్. ఈ విజయం మీ అందరికీ చెందుతుంది' అని సూర్య అన్నాడు.'మీరు గమనిస్తే.. సెమీ ఫైనల్స్ వరకు అత్యధిక పరుగులు చేసిన, ఎక్కువ వికెట్లు సాధించిన ఆటగాళ్ల జాబితాలో భారత క్రికెటర్లు ఎవరూ లేరు. అయినా మేం విజయం సాధించాం. ఇదంతా జట్టుగా ఆడటం వల్లే సాధ్యం అయింది. గత 18 నెలలుగా మేం ఈ దృక్పథంతోనే ముందుకు సాగుతున్నాం. అయితే ప్రపంచ కప్ గెలిచేశాం.. ఇక విశ్రాంతి తీసుకుంటామని చెప్పే ప్రసక్తే లేదు. మా తర్వాతి లక్ష్యం ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధించడమే. అలాగే అదే సంవత్సరంలో జరగనున్న టీ20 ప్రపంచ కప్‌లోనూ విజేతగా నిలవడమే టీమిండియా లక్ష్యం. హ్యాట్రిక్ విజయాలు సాధిస్తే.. ఆ మజానే వేరు కదా' అని సూర్యకుమార్ యాదవ్ వివరించాడు.

## టీ20 ప్రపంచ కప్2026లో సౌతాఫ్రికా తెలివితక్కువ జట్టు: మైఖేల్ వాన్

దక్షిణాఫ్రికా జట్టుపై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. టీ20 ప్రపంచ కప్ (20 చినీతీశ్రీత అబీజూ 2026)లో సౌతాఫ్రికాను తెలివితక్కువ జట్టుగా ఆయన అభివర్ణించాడు. సూపర్-8లో భాగంగా వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా ఓడిపోయి ఉంటే.. భారత్ టోర్నీ నుంచి నిష్క్రమించి ఉండేదని తెలిపాడు. బలమైన జట్టుగా ఉన్న టీమిండియాను టోర్నీ నుంచి బయటకు పంపించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డాడు.'స్టిక్ టూ క్రికెట్ అనే పాడ్ కాస్ట్‌లో ఆయన మాట్లాడుతూ...' నేను ఒక విషయం చెప్పాలని అనుకుంటున్నాను. టీ20 ప్రపంచ కప్2026 టోర్నమెంట్‌లో తెలివితక్కువ జట్టు ఏదో చెప్పనా?. దక్షిణాఫ్రికా చాలా తెలివితక్కువ జట్టు అని నా అభిప్రాయం. ఎందుకంటే సూపర్-8లో



జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్‌ను గెలవనిస్తే.. సెమీస్ రేసు నుంచి భారత్ తప్పుకునేది. ఆ సమయంలో వెస్టిండీస్, టీమిండియా సమాన పాయింట్లతో ఉన్నప్పటికీ.. నెట్ రన్‌రేట్‌తో విండీస్ ముందంజలో ఉంది. వెస్టిండీస్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా గెలిచి భారత్ వరల్డ్ కప్‌లో కొనసాగేందుకు అవకాశం కల్పించారు. ఆ తర్వాత జింబాబ్వే, వెస్టిండీస్‌లపై భారత జట్టు విజయం సాధించి సెమీస్ కు దూసుకెళ్లింది. సెమీస్‌లో ఇంగ్లాండ్‌ను ఓడించింది. చివరకు ఫైనల్‌లో న్యూజిలాండ్ ను ఓడించి.. టైటిల్ అందుకుంది. ఏ జట్టైన వరల్డ్ కప్ గెలవాలనుకుంటే.. ఉత్తమ జట్టును తొందరగానే టోర్నీ నుంచి బయటకు పంపాలి' అని మైఖేల్‌వాన్ అన్నాడు.టీ20 ప్రపంచ కప్2026 సూపర్- 8లో భాగంగా దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో 76 పరుగుల భారీ తేడాతో భారత్ ఘోర ఓటమిని చవిచూసిన విషయం తెలిసిందే. పొట్టి ప్రపంచ కప్ చరిత్రలోనే టీమిండియాకు ఇది పెద్ద ఓటమి. సౌతాఫ్రికా చేతిలో ఓటమితో భారత జట్టు నెట్‌రన్‌రేట్ మైనస్‌కు చేరి.. సెమీస్ అవకాశాలను కష్టతరం చేసుకుంది. కానీ జింబాబ్వే, వెస్టిండీస్‌లతో జరిగిన మ్యాచుల్లో విజయం సాధించి సెమీస్ కు చేరింది. అక్కడ ఇంగ్లండ్ తో తుది వరకు పోరాడి.. చివరకు 7 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆఖరుకు ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను చిత్తు చేసి వరుసగా రెండుసార్లు టీ20 ప్రపంచకప్ ట్రోఫీని అందుకుంది. దక్షిణాఫ్రికా మాత్రం సెమీస్‌లో న్యూజిలాండ్ చేతిలో చిత్తై టోర్నీ నుంచి నిష్క్రమించింది.

## సన్‌రైజర్స్ జట్టులోకి పాకిస్థానీ స్పిన్నర్..




లండన్: ఇంగ్లండ్‌లో జరిగే ద హండ్రెడ్ క్రికెట్ టోర్నీ గురించి గురువారం ఆటగాళ్ల వేలం జరిగింది. అయితే ఆ వేలంలో పాల్గొన్న సన్‌రైజర్స్ లీడ్స్ జట్టు.. పాకిస్థానీ మిస్టరీ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్‌ను కొనుగోలు చేసింది. దీంతో సన్ టీవీకి చెందిన ఓనర్స్‌పై ఆన్‌లైన్‌లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తున్నాయి. పాకిస్థానీ క్రికెటర్‌ను ఎలా వేలంలో కొనుగోలు చేశారని సన్‌రైజర్స్ జట్టు యజమాని కావ్య మారన్‌పై నెటిజన్స్ ఫైర్ అవుతున్నారు. ద హండ్రెడ్ టోర్నీలో మొత్తం 8 జట్లు పోటీపడనున్నాయి. దీని కోసం జరిగిన క్రికెటర్ల వేలంలో అబ్రార్ అహ్మద్‌ను సన్‌రైజర్స్ జట్టు సొంతం చేసుకున్నది. కోచ్ డేనియల్ వెటోరి పాకిస్తానీ క్రికెటర్‌కు ప్రియార్టీ ఇచ్చినట్లు తెలుస్తోంది. 2.34 కోట్లకు అబ్రార్‌ను సన్‌రైజర్స్ జట్టు కొనుగోలు చేసింది. గతంలో నార్తర్న్ సూపర్‌ఛార్జర్స్ పేరుతో ఉన్న జట్టును సన్‌టీవీ టేకోవర్ చేసుకున్నది. అయితే ఐపీఎల్‌లో భాగస్వామ్యులైన మరో మూడు ఫ్రాంచైజీలు కూడా ద హండ్రెడ్ టోర్నీలో పాల్గొనే జట్ల కోసం కొంత వాటా తీసుకున్నారు.సన్ టీవీ ఓనర్స్‌కు ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు, దక్షిణాఫ్రికా టీ20 టోర్నీలో సన్‌రైజర్స్ ఈస్ట్రన్ కేప్ జట్లు ఉన్నాయి. ఈ రెండు జట్లలో పాకిస్థానీ క్రికెటర్లు లేరు. అయితే సన్‌రైజర్స్ లీడ్స్ కోసం మాత్రం పాకిస్థానీ స్పిన్నర్‌ను కొనుగోలు చేయడం వివాదాస్పదంగా మారింది. ద హండ్రెడ్ టోర్నీలో బర్మింగ్‌హామ్ ఫినిక్స్ జట్టు మరో పాక్ స్పిన్నర్ ఉస్మాన్ తారిక్‌ను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. 2008 నుంచి పాకిస్థాన్, ఇండియా మధ్య ఉన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఐపీఎల్‌లో పాక్ ప్లేయర్లు పాల్గొనడం లేదు.

## రవీంద్ర జడేజా రాయల్ వెల్కమ్: 'ధురంధర్' సీన్‌ను రీక్రియేట్ చేసిన స్టార్ ఆల్‌రౌండర్!





మరికొన్ని రోజుల్లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19 వ సీజన్ ప్రారంభం కాబోతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఐపీఎల్ 2026 సీజన్ కోసం రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) జట్టులో చేరిన స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాకు జైపూర్‌లో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా జడేజా తనదైన శైలిలో సందడి చేస్తూ సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు. బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా నటించిన 'ధురంధర్' చిత్రంలోని ఒక వైరల్ సీన్‌ను జడేజా అద్భుతంగా రీక్రియేట్ చేశారు. రాజస్థానీ సంప్రదాయ పద్ధతిలో 'ఖమ్మా ఘని (అందరికి నమస్కారం), రాజస్థాన్!' అంటూ ఆయన పలకడం చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు. చెన్నై సూపర్ కింగ్స్‌కు కీలక ఆటగాడిగా ఉన్న జడేజా, ఇప్పుడు మళ్లీ రాజస్థాన్ రాయల్స్ జెర్సీలో తన ప్రయాణాన్ని ప్రారంభించబోతుండటంతో క్రికెట్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ వెల్కమ్ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారగా, "జడ్డూ వచ్చేసాడు" అంటూ ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు.


## యువీతో ప్రాక్టీస్ సెషన్.. పంత్ కెరీర్‌కు ప్లస్ అవుతుందా?

అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్... ఇలా పలు భారత క్రికెటర్లు ప్రస్తుతం అద్భుతంగా రాణిస్తున్నారు. మరి వీరికి మెంటార్, కోచ్ లేదా శిక్షణ ఇచ్చి రాటుదేలేలా చేసింది ఎవరో తెలుసా? టీమిండియా క్రికెట్ దిగ్గజం యువరాజ్ సింగ్. ప్రస్తుతం ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్న టీమిండియా స్టార్ బ్యాటర్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ కూడా ఈ జాబితాలోకి చేరిపోయాడు.ఐపీఎల్ 2026 నేపథ్యంలో యువీ పర్యవేక్షణలో ముంబైలో పంత్ ప్రాక్టీస్ చేశాడు. యువరాజ్ సింగ్, రిషభ్ పంత్ కలిసి నాలుగు రోజుల పాటు బ్రబోర్న్ స్టేడియంలో ప్రాక్టీస్‌లో పాల్గొన్నారు. యువీ.. పంత్‌కు బ్యాటింగ్‌లో కీలకమైన సూచనలు చేశాడు. బౌలర్లు సంధించిన బంతుల్ని యువీ పర్యవేక్షణలో పంత్ షాట్లు ఆడాడు. పంత్ గత కొంతకాలంగా వైట్ బాల్ క్రికెట్‌లో పెద్దగా రాణించడం లేదు. ఈ నేపథ్యంలో యువీతో ట్రైనింగ్ ప్రాధాన్యం సంతరించుకుంది. అభిషేక్ శర్మ, గిల్ వంటి ప్లేయర్లకు అద్భుతమైన ట్రైనింగ్ ఇచ్చి రాటు దేలేలా చేసిన యువీ.. పంత్‌ను కూడా ఆ స్థాయిలో తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నాడు. యువీతో ప్రాక్టీస్ సెషన్.. పంత్ కెరీర్‌కు ప్లస్ అయ్యే అవకాశం ఉంది. ఈ ఐపీఎల్‌లో రాణించి తిరిగి టీమిండియాలో పునరాగమనం చేయాలనే తపనతో ఉన్నాడు.యువీతో ప్రాక్టీస్ సెషన్ ముగిశాక పంత్ చెన్నైలోని లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ క్యాంప్‌నకు హాజరయ్యాడు. ఈ క్యాంప్‌ను బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్, బ్యాటింగ్ కోచ్ లాన్స్ క్లూసెనర్ పర్యవేక్షించారు. ఆయుష్ బదోని, మొహ్సిన్ ఖాన్, హిమ్మత్ సింగ్, దిగ్వేశ్ సింగ్, మయాంక్ యాదవ్, ప్రిన్స్ యాదవ్ తదితరులు హాజరవుతున్నారు. మార్చి 15 తర్వాత ఈ శిబిరం లఖ్‌నవూకు మారనుంది. ఏప్రిల్ 1న లఖ్‌నవూ.. ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది.







# నాలుగేళ్ల వివాహ బంధానికి చెల్లుచీటి



నటి హన్సిక తన భర్త నుంచి విడాకులు తీసుకుని,. నాలుగేళ్ల వివాహబంధానికి ముగింపు పలికారు విడాకుల అనంతరం ఆమె తాజాగా సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. పంజాబీ పదం 'చార్డీ కలా..' అని రాశారు. ఎప్పుడూ ఉత్సాహంతో ముందుకుసాగాలని.. ప్రతికూల పరిస్థితుల్లోనూ ఆశను కోల్పోవద్దని దీని అర్థం. 2022 డిసెంబర్‌లో సోహైల్-హన్సిక వివాహం చేసుకున్నారు. వీరి వివాహాన్ని 'లవ్ షాదీ డ్రామా' అనే పేరుతో డాక్యుమెంటరీ సిరీస్‌గా కూడా విడుదల చేశారు. గతేడాది ఆగస్టులో ఆమె సోషల్ మీడియాలో పెళ్లి ఫొటోలు డిలీట్ చేయడంతో విడాకుల రూమర్స్ మొదలయ్యాయి. మార్చి 11న వీరికి కోర్టు విడాకులు మంజూరుచేసింది. టాలీవుడ్, కోలీవుడ్ ప్రేక్షకులను తన అందం, నటనతో అలరించిన ప్రముఖ నటి హన్సిక మోత్వాని వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్త నెట్టింట ఎంతగా వైరల్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సోహైల్ కతూరియాని ప్రేమించి పెళ్లి చేసుకున్న హన్సిక అతనికి విడాకులు ఇచ్చినట్టు జోరుగా ప్రచారం సాగింది. కొంతకాలంగా ఈ జంట మధ్య విభేదాలు ఉన్నాయని ప్రచారం జరుగుతుండగా, ముంబైలోని బాంద్రా కోర్టు వీరి విడాకులను ఖరారు చేసిందని కొన్ని మీడియా వర్గాల్లో వార్తలు వెలువడ్డాయి. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు. అయితే తాజాగా హన్సిక తన సోషల్ మీడియాలో ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది. చర్ది కాలా ఆల్వేస్ అనే పంజాబీ కొటేషన్ షేర్ చేయగా, దాని అర్థం ఏంటంటే.. ఎలాంటి కష్టాలలో ఉన్నా కూడా పాజిటివ్‌గా, ధైర్యంగా ఉండాలని దీని అర్థం.అంటే తన జీవితంలో మరో కొత్త అధ్యాయం ప్రారంభించడానికి తాను సిద్ధంగా ఉన్నానని హన్సిక ఇన్‌డైరెక్ట్ కామెంట్ పెట్టి ఉంటుందని నెటిజన్స్ భావిస్తున్నారు. ఇక హన్సిక మోత్వానీ, వ్యాపారవేత్త సోహైల్ కతూరియా 2022 డిసెంబర్ 4న రాజస్థాన్‌లోని జైపూర్‌లో అట్టహాసంగా జరగగా, ఈ పెళ్లి వేడుక ఎంతో గ్రాండ్‌గా జరిగి అప్పట్లో సోషల్ మీడియాలో కూడా పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. పెళ్లి తర్వాత కొంతకాలం వరకు ఈ జంట సంతోషంగా జీవిస్తున్నట్లు కనిపించింది. అయితే పెళ్లి అనంతరం కొన్ని నెలలకే వీరిద్దరి మధ్య విభేదాలు మొదలయ్యాయని సినీ వర్గాల్లో ప్రచారం జరిగింది. గత కొంతకాలంగా హన్సిక తన భర్తకు దూరంగా ఉంటూ తల్లితో కలిసి నివసిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అదే సమయంలో హన్సిక తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుంచి భర్తతో కలిసి ఉన్న పెళ్లి ఫోటోలను తొలగించడం కూడా ఈ పుకార్లకు మరింత బలం చేకూర్చింది.

# అలా మొదలైంది మా ప్రేమ ప్రయాణం

## నయనికతో ప్రేమను పంచుకున్న అల్లు శిరీష్



టాలీవుడ్ యువ హీరో అల్లు శిరీష్ ఇటీవల పెళ్లి చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. మార్చి 6న హైదరాబాద్‌లో జరిగిన ఘనమైన వేడుకలో తన ప్రియురాలు నయనిక రెడ్డిని వివాహం చేసుకున్నారు. ఈ పెళ్లి వేడుకకు కుటుంబ సభ్యులు, సినీ ప్రముఖులు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. పెళ్లి తర్వాత ఈ జంట తమ తమ పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ, తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అల్లు శిరీష్ తన లవ్ స్టోరీ, పెళ్లి నిర్ణయం, హనీమూన్ ప్లాన్స్ గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించారు. అల్లు శిరీష్ తెలిపిన వివరాల ప్రకారం, నయనికను మొదటిసారి ఒక పార్టీలో కలిశానని చెప్పారు. ఆ పార్టీని హీరో నితిన్, ఆయన భార్య షాలిని కందుకూరి ఏర్పాటు చేశారు. అది హీరో వరుణ్ తేజ్, హీరోయిన్ లావణ్య త్రిపాఠి వివాహం సందర్భంగా జరిగిన పార్టీ అని ఆయన వివరించారు. నయనిక, శాలినికి బెస్ట్ ఫ్రెండ్ కావడంతో అక్కడే మొదటిసారి ఇద్దరం కలుసుకున్నామని చెప్పారు. ఆ పరిచయం క్రమంగా ప్రేమగా మారిందని శిరీష్ వెల్లడించారు. డేటింగ్ ప్రారంభించినప్పటి నుంచే ఇద్దరూ పెళ్లి గురించి మాట్లాడుకున్నామని అల్లు శిరీష్ తెలిపారు. భవిష్యత్తులో కుటుంబం ఏర్పాటు చేసుకోవాలని ఇద్దరికీ ఒకే అభిప్రాయం ఉందని చెప్పారు. తమకు పుట్టబోయే పిల్లలు ఇంట్లో తప్పకుండా తెలుగులో మాట్లాడాలని కూడా ఇద్దరూ నిర్ణయించుకున్నామని కూడా చెప్పారు. నయనికలో తనకు అత్యంత నచ్చిన విషయం ఆమె సెన్స్ ఆఫ్ హ్యూమర్ అని శిరీష్ చెప్పారు. ఆమె చాలా సూటిగా మాట్లాడుతుందని, ఏ విషయమైనా నేరుగా చెప్పేస్తుందని అన్నారు. ఏదైనా నచ్చకపోతే అదే విషయాన్ని స్పష్టంగా చెబుతుందని తెలిపారు. తన జీవితంలోని అన్ని విషయాలను ఆమెతో పంచుకుంటానని, తన సినిమాల గురించి కూడా నయనిక నిజాయితీగా అభిప్రాయం చెబుతుందని శిరీష్ వెల్లడించారు. ఒకసారి నయనికతో కలిసి కాఫీ షాప్‌కు వెళ్లిన విషయం బయటకు తెలిసి కుటుంబ సభ్యులకు కూడా సమాచారం వెళ్లిందని శిరీష్ చెప్పారు. స్నేహా రెడ్డి, నయనిక సోదరి నిహారిక మంచి స్నేహితులు కావడంతో వారి ప్రేమ గురించి కుటుంబంలో అందరికీ తెలిసిపోయిందని చెప్పారు. హనీమూన్ గురించి కూడా అల్లు శిరీష్ మాట్లాడారు. ప్రస్తుతం ఇద్దరూ తమ తమ పనుల్లో బిజీగా ఉన్నారని చెప్పారు. కొత్త అపార్ట్‌మెంట్‌ను రెడీ చేసుకుంటున్నామని, నయనిక కూడా తిరిగి తన పనితో బిజీ అయిందని చెప్పారు.



# అల్లు అర్జున్, అట్లీల ప్రాజెక్ట్‌పై కథనాలు


## ఆసక్తి రేకెత్తిస్తున్న తాజా వార్తలు




ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిని రేకెత్తిస్తున్న ప్రాజెక్టులలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, ప్రముఖ దర్శకుడు అట్లీ కలయికలో రూపొందుతున్న సినిమా ఒకటి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్‌ను కేవలం పాన్ ఇండియా స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో గ్లోబల్ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుని రూపొందిస్తున్నట్టు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే జవాన్ చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న అట్లీ, ఈ కొత్త ప్రాజెక్ట్‌ను భారీ స్థాయిలో విడుదల చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని సమాచారం. ఈ నేపథ్యంలో సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికర వార్త ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. సినిమా గ్లింప్స్‌ను బాలీవుడ్ బాద్షా షారూఖ్ ఖాన్ చేతుల మీదుగా విడుదల చేయాలని చిత్ర బృందం ఆలోచిస్తున్నట్టు టాక్ వినిపిస్తోంది. ఒకవేళ ఇది నిజమైతే, అది సాధారణ ప్రమోషన్ మాత్రమే కాకుండా గ్లోబల్ మార్కెటింగ్ స్ట్రాటజీగా మారే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అంటున్నారు. . ముఖ్యంగా గల్ఫ్ దేశాలు, ఉత్తరాది రాష్ట్రాల్లో ఆయనకు మంచి ఫ్యాన్ బేస్ ఏర్పడింది. అయితే షారుక్ ఖాన్‌కు ఉన్న అంతర్జాతీయ క్రేజ్ మరో స్థాయిలో ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఆయనకు కోట్లాది అభిమానులు ఉన్నారు. అందుకే షారుక్ ఖాన్ ఈ సినిమా గ్లింప్స్‌ను లాంచ్ చేస్తే, అది కేవలం ఒక ప్రాంతీయ సినిమా ప్రమోషన్‌గా కాకుండా 'ఇండియన్ బిగ్గెస్ట్ ప్రాజెక్ట్'గా ప్రపంచ మీడియా దృష్టిని ఆకర్షించే అవకాశం ఉంది.



# డాల్బీ సినిమాస్ ఫార్మేట్‌లో పెద్ది విడుదల




తెలుగులో అగ్ర తారల సినిమాలు అత్యాధునిక సాంకేతిక హంగులతో రూపొందుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలవుతుండడంతో అందుకు తగ్గ ప్రమాణాలు తమ సినిమాల్లో కనిపించేలా జాగ్రత్తలు తీసుకొంటున్నాయి నిర్మాణ సంస్థలు. రామ్‌చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రాన్నీ డాల్బీ సినిమాస్ ఫార్మేట్‌లో విడుదల చేయనున్నట్టు సినీ వర్గాలు ప్రకటించాయి. ప్రత్యేకమైన కథా నేపథ్యం, భారీస్థాయి యాక్షన్ అంశాలు, భావోద్వేగాల మేళవింపుగా రూపొందుతున్న ఈ సినిమా డాల్బీ ఫార్మేట్‌లో ప్రేక్షకులకు మరింత ఘనమైన, ప్రత్యేకమైన అనుభూతిని పంచుతుందని సినీ వర్గాలు చెప్పాయి. ఈ ఏడాది భారీస్థాయి అంచనాల మధ్య రూపొందుతున్న సినిమాల్లో 'పెద్ది' ఒకటి. ఏప్రిల్ 30న విడుదల కానుంది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ నటిస్తున్నారు. బుచ్చిబాబు సానా దర్శకుడు. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పిస్తున్నాయి. శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ తదితరులు నటిస్తున స్వరాలు సమకూరుస్తున్నారు.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**